Whatsapp No: 9440662699

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సంపుటి : 2 సంచిక 32, పేజీలు 8 రూ. 2/-

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక

సోమవారం 1- ఆదివారం 7, మే 2017

## తాటిచెట్టే కదా అని తేలిగ్గా చూడకండి...

కాలాలకు తగ్గట్లు ప్రకృతి మానవుడికి ఎంతో ఇచ్చింది. అయితే అవగాహనారాహిత్యంతో మనిషి వాటిని నిర్లక్ష్యం చేస్తున్నాడు. మనిషి క్రూరత్వానికి గురవుతున్న వాటిలో చెట్లు అందునా తాటి చెట్టు ఒకటి.

**రాజధానివార్తలు డెస్క్ :** నూతన రాజధానికి రోడ్లు, భవనాలు పేరుతో తాటిచెట్లను విచక్షణారహితంగా అధికారుల తొలగిస్తున్నారు. పక్కరాష్ట్రాలు తాటి చెట్లతో ఎంతో ఆదాయం సంపాదిస్తున్నారు. సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయిన ఆదాయాన్ని తిరిగి పొందేందుకు తమిళనాడు ప్రభుత్వం తాటి చెట్లతో ఆదాయం పొందుతున్న విధానాన్ని పరిశీలించాలని అధికారులను పంపారు. విధివిధానాలను రూపొందించి ప్రస్తుతం ఆదిశలో ఆదాయాన్ని పొందేందుకు పథకం రూపొందించారు. అయితే మన రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా ఉంది. పంటపొలాలు, చెట్లు చేమలతోపాటు తాటి చెట్లను కూడా నరికివేస్తున్నారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందుచూపు లేకపోవడమే కారణంగా తెలుస్తోంది. ఎండాకాలం చల్లగా ఉండే తాటి ముంజలను తినని వారుండరు. లేత ముంజెల్లోని నీరు, ఎండదెబ్బకు గురికాకుండా చేస్తుంది. పాతకాలంలో ఎవరి పంటపొలాలు, తోటల్లోని తాటిచెట్ల

- మిగతా 2 లో



## నమూనా నగరమే ఆదర్శ ప్రాయం

### విక్రం సోని



**అమరావతి :** నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతి కట్టడాలపై ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త, ఢిల్లీ జేఎన్‌యూ ప్రొఫెసర్ విక్రం సోనీ తన విలువైన అభిప్రాయాలను వెల్లడించారు. మంచినీటి సౌకర్యం, మూడు పంటలు పండే సారవంతమైన భూములను పరిరక్షించుకుని రాబోయే తరాలు వాడుకోవాలని ఆయన సూచించారు.

ప్రపంచ ప్రఖ్యాత నగరమని ఎక్కువ ఖర్చులతో నిర్మించి, వనరులను దుర్వినియోగపరచి, పర్యావరణ సమతుల్యాన్ని మార్చడం, పంట భూములను నాశనం చేయడం కంటే ఒక స్వయం సమృద్ధి నగరాన్ని నిర్మిస్తే రాబోయే నూతన నగరాలకు ఆదర్శంగా ఉంటుందని ఆరు నెలల క్రిందనే ఈ నగర నిర్మాణ ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందచేసామని విక్రం సోనీ వెల్లడించారు.

దేశంలోనే అత్యంత సారవంతమైన ఈ భూమిలో ఏడాదికి ఎకరానికి రూ. 10లక్షల వరకు రాబడి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన అమరావతి నగరంలో కాసినోలు, పబ్‌లు, రిసార్టులు,స్టార్ హోటళ్లు రాబోతున్నాయని తెలిసి ఆశ్చర్యం పోయానన్నారు. ఫేస్1,2లలో నిర్మించబోయే 216 చదరపు కిలో

- మిగతా 6 లో

## ఉభయచర వాహనం



ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఒక కొత్త వాహనాన్ని త్వరలో రాజధాని అమరావతిలో ప్రవేశపెట్టనుంది . భూమిమీద, నీటిమీద వెళ్లగలిగే ఈ ఉభయచర వాహనాన్ని తీసుకురావటంలో కొంతజాప్యం జరిగినా త్వరలో ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామని పర్యాటకరంగ అధికారులు తెలిపారు. ముందుగా కృష్ణా నదిలో విహారయాత్రకు నడిపించి, తర్వాత ప్రయణికులను పున్నమి ఘాట్ నుంచి పవిత్ర సంగమం వరకు చేరవేస్తుందన్నారు. ప్రస్తుతం పోలవరంలో దీన్ని ట్రయల్‌రన్‌గా నడుపుతున్నామని, టూరిజం డైరెక్టర్ హిమాంషు శుక్లా తెలిపారు. కృష్ణానదిలో తిప్పటానికి ప్రస్తుతం

- మిగతా 2 లో

## చీరలే యూనిఫారాలుగా పెట్టండి

### హౌస్‌కీపింగ్ వర్కర్లు



**రావా ప్రతినిధి, వెలగపూడి :** రాజధాని ప్రాంతం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే తాత్కాలిక సచివాలయం, శాసనసభ వచ్చేశాయి. త్వరలో శాశ్వత సచివాలయం, అధికారుల,మంత్రులు ఇళ్ల నిర్మాణం కూడా జరుపుతామని ప్రభుత్వం తెలుపుతోంది. పంటపొలాలతో నిండిన పల్లెటూరి వనితలు ప్రస్తుతం ఈ మార్పులకు అనుగుణంగా వారి జీవితాలను మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

నిన్నమొన్నటి వరకు కూలీ పనులకు వెళ్లిన మహిళలు పొలం పనులు లేకపోవడంతో సచివాలయం, శాసనసభల్లో హౌస్ కీపింగ్ పనులకు వెళుతున్నారు. దీనిపై రాజధాని ప్రతినిధి స్పందన కోరగా, ఇదివరలో పొలం పనులకు వెళ్లినప్పుడు చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండేవని,

- మిగతా 2 లో

- మే 1 నుంచి హైకోర్టుకు సెలవులు
- యాపిల్ సంస్థను ఆంధ్రాకు తీసుకురావాలని ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు
- నష్టపరిహారం పూర్తిగా చెల్లించిన తరువాతే మా ఇళ్లను తీసుకోవాలన్న రాయపూడి రైతులు

### లోపలి పేజీల్లో...

సచివాలయంలో ప్లేస్కూలు 3 లో

వాగాడంబరమే... ఉపకారం శూన్యం... 5 లో

మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంకు గుండెపోటు 6 లో

ప్రజలే లోకువ... 8 లో

Amaravati
Email : Plcbdevelopers@gmail.com
Pattan H.Khan, M.sc.
94406 62699
K.V.P. Ravi Kumar
96768 44442
PARVATI LALITA CHANDRASEKHARA BHARATI
DEVELOPERS PVT LTD
* Land Development
* Construction,
* Ultra Modern Townships
* Residential
* Commercial Complexes
* Property Maintenance
* Product Marketing

రాజధాని వార్తలు
కలం

# తోటకూరనాడే...

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నేతల ఇసుకదందా వెలుగులోకి వచ్చింది. దాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం యంత్రాంగం సిద్ధం కాగానే నాయకులు దాడులకు తెగబడ్డారు. దాంతో ముసునూరు మండల ఎమ్మార్వో వనజాక్షి రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఇసుకదందాను అడ్డుకునేందుకు ఆమె ట్రాక్టరుకు అడ్డంగా కూర్చొందని చెంపదెబ్బకొట్టి, జుట్టు పట్టుకుని ఈడ్చిపారేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని అఘాయిత్యాన్ని రాష్ట్ర ఉద్యోగులు, ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరు. ఈ ఘటనతో అధికారులంతా రాజకీయనాయకుల తొత్తులుగా మారిపోయారు. ఈ కోవలోనే అధికార పార్టీ ధనదాహానికి 22 ఏర్పేడులో మంది బలయ్యారు. చిత్తూరు జిల్లా స్వర్ణముఖినదిలో రెండేళ్ళుగా ఇసుక అక్రమ రవాణా సాగించి అధికార పార్టీ నేతలు కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారు. ఫలితంగా భూగర్భజల మట్టం పడిపోయిందని విన్నవించేందుకు మునగలపాలెం గ్రామం నుండి రైతులు ఏర్పేడు మండల కేంద్రానికి వచ్చారు. ఇసుక అక్రమ రవాణా గురించి విన్నవించేందుకు వచ్చిన రైతులను సమాధానపరిచేందుకు ఆపాటికే అక్కడకు వచ్చిన జిల్లా ఎస్.పి.ప్రయత్నించి ఉంటే ఏర్పేడు దుర్ఘటన జరిగి ఉండేదికాదు.

స్వర్ణముఖినది నుంచి ఇసుకను చెన్నై, బెంగుళూరుకు విచ్చలవిడిగా తరలించి అధికారపార్టీ నేతలు కోట్ల రూపాయలు వెనకేసుకున్నారు. మునగల పాళెం గ్రామస్తులే కాకుండా పరిసర ప్రాంతాల గ్రామస్తులు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుకొచ్చినా ఫలితం దక్కలేదు. మునగలపాళెం రైతులు వెంకటగిరి రోడ్డులో గల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఈ సమయంలో పత్రికా విలేకరి ఒకరు జిల్లా ఎస్పీ పోలీసుస్టేషన్లో ఉన్నారని సమాచారం తెలుపగానే రైతులందరూ పోలీసు స్టేషన్ వద్దకు వచ్చారు. జిల్లా ఎస్.పి తప్పించుకునే ధోరణి వ్యవహరించడంతో రోడ్డుపైనే నిలబడి ఉండగా, లారీ దూసుకొచ్చి కరెంటు స్థంభాన్ని కొట్టంతో అది అక్కడ ఉన్న రైతులపై పడి విద్యుత్ షాక్ కు గురి చేసి, అందరినీ కడుపున పెట్టుకొంది. ఇసుక అక్రమ రవాణా అజమాయిషీ చేసే అధికారం పోలీసులకు లేదా? ఒకవేళ లేకున్నా వచ్చిన రైతులను సమాధాన పరిచే బాధ్యత జిల్లా ఎస్పీకి లేదా? వై.ఎస్.ఆర్. కాంగ్రెస్‌లో ఉండి గోడ దూకి మంత్రి పదవి పొందిన అమర్‌నాథరెడ్డి సొంత ప్రాంతం రామసముద్రం మండలంలో కర్ణాటక సరిహద్దులలోగల పశ్చిమజిల్లా ప్రాంతం నుండి ప్రస్తుతం ప్రతిరోజు వేలాది ట్రక్కుల ఇసుక కర్నాటక రాష్ట్రానికి తరలింపబడుతున్నట్లు మీడియాలో వార్తలు వెల్లువెత్తడం ప్రభుత్వం తిరస్కరించగలదా? శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్వర్ణముఖినది ఎక్కువ ప్రాంతంలో విస్తరించినందున భారీస్థాయిలో ఇసుక చెన్నైకు తరలింపబడుతుండగా, సత్యవేడునియోజక వర్గంనుండి గ్రావెల్, ఒకరకమైన మట్టి తమిళనాడు రాష్ట్రానికి నిత్యం తరలిస్తున్నారు. గోదావరి పుష్కరాలు సందర్భంగా 29 మంది మృతి చెందిన ఘటనలో ప్రభుత్వ అడ్వకేటు వాదన వినిపిస్తూ ఈ దుర్ఘటనకు ఎవరూ బాధ్యులు కాదని వెల్లడించడం తరహాలోనే ఈ విషయంపై కూడా నిజానిజాలు బయటకు వచ్చే అవకాశం లేదు.కేవలం లారీ డ్రైవర్, క్లీనర్‌పై కేసుమోపి వారిని బాధ్యులనుచేయడం మినహా ప్రభుత్వం ఏమీ చేయదు .అందుకే మంత్రి నారాలోకేష్ ఘటనా స్థలానికి వెళ్లినప్పుడు మహిళలు అతనిపై విరుచుకు పడ్డారు. ఇప్పటికే అవినీతిలో నెంబర్ వన్‌స్థానాన్ని ఆక్రమించిన రాష్ట్రం దేశంలో పరువుపోగొట్టుకుంది.

ఇసుకదందాలను అరికడతామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని ముఖ్యమంత్రి తెలపడం బాధితులను మభ్యపెట్టడానికే తప్ప, నిజాయితీగా ప్రవర్తిస్తారనుకోవడం అవివేకం.. అదే జరిగి ఉంటే నీ పరిధిలోలేని ప్రాంతంలో ట్రాక్టరుకు అడ్డంగా ఎందుకు కూర్చున్నావని వనజాక్షిని ఆయన మందలించి ఉండేవారు కాదు..అధికార పార్టీ అక్రమాలను సహించగలిగి ఉండేవారుకాదు. ఏర్పేడు ఘటనకు బాధ్యత వహించాల్సింది ప్రభుత్వం మాత్రమే... వనజాక్షి కేసులో చంద్రబాడు నిర్విర్యంగా వ్యవహరించి ఉంటే విజయవాడ ఆర్టీఓ కమిషనర్ ఘటనకూడా జరిగి ఉండేదికాదు.

# తాటిచెట్టే కదా అని తేలిగ్గా చూడకండి...

(మొదటిపేజీ తరువాయి)

గెలలను వారే దింపుకొని పైన కొబ్బరి బోండాంకు మాదిరి కట్ చేసి వేలుతో ముంజెలను బెజ్జంపెట్టి దానిలోని నీటిని జుర్రుకొని తాగి ఆపై గోటితో ముంజెను తీసి తినేవారు. అయితే ప్రస్తుత తరానికి ఈ ప్రక్రియ తెలియదు. తాటి ముంజెలను తీసి అమ్ముతుండగా, వాటి పై తొక్కతీసి, కాసేపు ఫ్రిజ్‌లో పెట్టి నేటి తరం తల్లులు పిల్లలకిస్తున్నారు.



అలాగే తాటి బెల్లం, తాటి బెల్లంలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది. దీని రేటు కాస్త ఎక్కువయినప్పటికీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇదివరలో బాలింతలకు ఈ బెల్లానే నువ్వుల్లో దంచి పెట్టేవారు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందటానికి అవకాశం ఉండేది. ఇప్పటిలా బీకాంప్లెక్స్ , ఐరెన్ మందుల వాడకం అవసరం ఉండేదికాదు.

రోజుకు ఒక చెట్టు నుండి ఆరు లీటర్ల వరకు నీరాను తీయవచ్చు. దాదాపు 100 లీటర్ల నీరా నుంచి 13–14 కిలోల బెల్లం పొందవచ్చు. ఈ విధంగా తాటి నీరాతో ఇంటి వద్దనే బెల్లం తయారు చేస్తే ఒక గీత కార్మికుడు రోజుకు రూ.700 నుంచి రూ.1000 వరకు ఆదాయం పొందవచ్చు. తాటి బెల్లం పొడికి మరింత ధర వస్తుంది. గీత కార్మికులు తాటి చెట్ల ద్వారా ఏడాది పొడవునా ఆదాయం పొందే మార్గాలున్నాయని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాటి చెట్టు అత్యంత ప్రాధాన్యత గలది. ఇందులోని భాగాలన్నీ పనికివచ్చేవే.తాటి నుంచి లభ్యమయ్యే విలువైన పదార్థాలలో నీరా అతి ముఖ్యమైనది. తాటి గెలల నుంచి ఊరే రసాన్ని తాజాగా ఉన్నప్పుడు నీరా అంటారు. తాజా నీరాను కల్లు అంటారు. ఇది మత్తును కలుగజేస్తుంది. ఆడ, మగ చెట్ల నుంచి కూడా నీరా లభిస్తుంది. తాటి నీరాలో సుమారు 12–15 వరకు చక్కెర శాతం ఉంటుంది. ఆడ చెట్ల జనవరి నుంచి మే వరకు లభిస్తుంది. మగ చెట్లలో ముందుగా అంటే నవంబర్ నుంచి వస్తుంది.

ఇక తాటి కల్లు విషయానికి వస్తే అప్పటికప్పుడు తీసిన కల్లుతాగితే ఎంతో చలవ చేస్తుందని చెబుతారు. అయితే పులియబెట్టడం వల్ల ఫలితాలు వేరే వస్తాయని అంటున్నారు. ఇవన్నీ కూడా సామన్య రైతులకు, రైతు కూలీలకు ఆదాయాన్ని తెచ్చిపెట్టేవే.. నగరీకరణ నేపథ్యంలో వీరంతా నడిరోడ్డున పడుతున్నారు. నిజానికి వీటిని విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థికంగా మరిన్ని లాభాలు పొందడమే కాకుండా స్థానికులకు ఉపాధికూడా కలుగించినవారవుతారు. తాటి పండ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. వాటితో చాలా రకాలయిన ఆహారపదార్థాలు తయారు చేయవచ్చు. తాటి చాప అంటే తాటిపండు రసంతో జెల్లీ తయారీ మనకు ఎప్పటి నుంచో ఉంది. తాటిపండ్లు తిన్నతర్వాత వాటి టెంకల నుంచి వచ్చే తేగలను పిల్లలు పెద్దలు ఎంతో ఇష్టంగా తింటారు. ఇదివరలో తాటి చెట్లు నిట్టాళ్లుగా, వాసాలుగా ఉపయోగించి ఇళ్లు కట్టుకునేవాళ్లం. ఎండాకాలంలో తాటాకు ఇళ్లు చల్లగా ఉంటాయి. పెళ్లిళ్లకు తాటాకు పందిర్లు ఫేమస్..

రాజధాని ప్రాంతమైన ఉండవల్లి రామాలయం వద్ద నివసించే వేముల లక్ష్మయ్య కల్లుగీత కార్మికుడు.. ఈ ప్రాంతంలో తాటిచెట్లు గణనీయంగా తగ్గిపోయాయని, అయితే కొద్దిమంది రైతుల దగ్గర ఉన్న చెట్లనే లీజుకు తీసుకున్నానన్నారు. చెట్టుకు రూ. 200 ఇచ్చి కల్లు తీస్తున్నామన్నారు. చెట్టుకి గాటుపెట్టి ఉదయం 5 లీటర్ల కుండను పెడతామని సాయంత్రానికి అది నిండుతుంని, మళ్లీ సాయంత్రం పెడితే తెల్లారికి మరో ఐదులీటర్ల కల్లు వస్తుందన్నారు. లోటా పదిరూపాయలకు తాటి కల్లు అమ్ముతున్నానని, వ్యాపారం బాగున్నరోజున రూ. 1000 వస్తుందన్నారు. తాటి చెట్లుతగ్గిపోవడం, రేట్లు పెరగడంతో నీళ్లు కలపాల్సి వస్తుందన్నారు. ఉండవల్లి సెంటర్‌లో అమ్మకం పెడుతున్నానన్నారు. ఇదివరలో పెళ్లిళ్లలో కలగల్లు కార్యక్రమం ఆచారంగా ఉండేదని, ఇప్పుడు పరిస్థితులతోపాటు, ఆచారవ్యవహారాలు కూడా మారిపోయాయన్నారు. రానున్న రోజుల్లో రాజధానిగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే జీవనం కష్టంగా మారుతుందని లక్ష్మయ్య వాపోయారు.

ఎండాకాలం నీళ్లులేక
చాలా పక్షులు చనిపోతున్నాయి



పక్షులకు నీళ్లు, ఆహారం అందించి
వాటిని కాపాడండి

# చీరలే యూనిఫారాలుగా పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

అయితే ప్రస్తుతం అలా ఉండటంలేదని రమణి అనే మహిళ వాపోయారు. ఈ ఉద్యోగంలో చేరినప్పుడే ఈ డ్రస్‌కోసం కూడా కాంట్రాక్టర్లు డబ్బులు కట్టించుకున్నారన్నారు. ఏడువేలు జీతం ఇస్తున్నారని, మరి కొంతమందికి కేవలం ఐదున్నర వేలే ఇస్తున్నారని మరికొందరు చెబుతున్నారు. అందరికీ సమానంగా జీతాలు ఇవ్వాలని కోరుతుండగా, ఇష్టమైతేనే చేయండి, లేకపోతే వద్దని అంటున్నారని వాపోతున్నారు. జీతంలో వెయ్యి ఆటో చార్జీలు అవుతున్నాయని, ఇంటికి రూ. 5000 తీసుకెళుతుంటే నెల అంతటికీ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. కనీస జీతాన్ని రూ. 9000 పెంచాలని వారు డిమాండు చేస్తున్నారు. అందరికీ ఫ్యాంటు షర్టులు యూనిఫారాలుగా ఇస్తున్నారని, ఈ డ్రస్సులో పంగటానికి ఇబ్బందిగా ఉందని



వారు వాపోతున్నారు. ఇలా కాకుండా చీరమీద షర్టు వేసుకున్నా, లేదంటే చీర ముడి వేసుకున్నా బాగానే ఉంటుందంటూ , ఒకే రకమైన చీరలను యూనిఫారాలుగా పెట్టాలని వారు కోరుకుంటున్నారు. తెలుగునేల, తెలుగు భాష, తెలుగు సంస్కృతి, అని మురిసిపోయే నాయకులు, అధికారులు పనివారికి పాశ్చాత్య రీతిలో ఫ్యాంటు, షర్టులు కేటాయించడం ఏమిటో తెలియడం లేదు. ఇక్కడి చీరలు ఎందుకు నచ్చడంలేదో మరి...

# ఉభయచర వాహనం

(మొదటిపేజీ తరువాయి)

ఆరు ఉభయచర వాహనాలను ముందుగా అందుబాటులోకి తెస్తున్నామని, రెండింటినీ సచివాలయ సిబ్బంది కేటాయించమని సి.ఆర్.డి.ఏ. అధికారులు కోరుతున్నారన్నారు. ఈ వాహనాలు పార్కింగ్ కోసం నదిఒడ్డున 8స్థలాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

రెండు దశలలో ఉభయచర వాహనాలను నడుపుతునున్నారు. భవాని పురంలోని బెర్మంపార్కు నుండి మొదలై కృష్ణానది మీదుగా లోటస్ హోటల్‌కు చేరుకుని అక్కడి నుంచి భూమిపై ఉండవల్లి గుహలు, పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, ఏ.పి. సచివాలయం, ఉద్దండ్రాయుని పాలెం, శైవక్షేత్రంకు చేరుకుని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ)2వద్ద ఆగి ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు అందించి కృష్ణానది మీదుగా పవిత్రసంగమం, దుర్గా మల్లేశ్వర దేవాలయం వెళ్లి, చివరకి భవానీపురం చేరుకుంటుంది. రెండవ మార్గమైన పవిత్రసంగమం దగ్గర మొదలై ఏపీటీడీసీ 2కు శైవక్షేత్రం, ఉద్దండ్రాయునిపాలెం, ఆంధ్రా సచివాలయం, మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, ఉండవల్లి గుహలు, లోటస్ హోటల్ ఏపీటీడీసీ డాక్, చేరుకుంటుందని టూరిజం అధికారులు చెబుతున్నారు.

# ఎండ తీవ్రతకు కోళ్లు విలవిల

- జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత
- అల్లాడుతున్న వృద్ధులు చంటి పిల్లలు
- వడదెబ్బకు బాధితులలో మొవ్వ ఆసుపత్రి కిటకిట



**రా.వా.ప్రతినిధి- కూచిపూడి :** జిల్లా వ్యాప్తంగా భానుడు భగభగ మండుతున్నాడు. ఉదయం 8 గంటల నుంచే మండుటెండలు ప్రారంభమవ్వడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఎండ తీవ్రతతో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతలకు కోళ్లు విలవిలలాడి పోతున్నాయి. మండలంలోని పలు కోళ్లషెడ్లపై వరిగడ్డి కప్పి స్ప్రింకర్లతో నీరు పెడుతున్నా ఫలితం కనిపించట్లేదు. వారం పది రోజులుగా గ్రామాల్లో నెలకొన్న ఎండలూ, వడగాల్పులతో ప్రజలు అల్లాడుతున్నారు. చల్లగాలులు వీచి అక్కడక్కడ చినుకు పడగా... వడగాల్పులు మొదలయ్యాయి. జిల్లాలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్య 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్యాహ్నం 12 గంటలకు 42 డిగ్రీలకు పెరిగింది. మొవ్వ ప్రభుత్వాస్పత్రిలో వడగాల్పుల బాధితులతో పడకలు నిండాయి. చెరకు పంటకు నీరు పెడుతున్నా ఎండి పోతోంది. అధికారులు వడగాలుల నివారణపై పలు సూచనలిస్తున్నారు. ఏప్రిల్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే... మే నెల రోహిణీ కార్తెలో రోళ్లు పగిలే ఎండలు వేస్తాయోమోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎక్కడికక్కడ మంచినీటి చలివేంద్రాలు వెలుస్తున్నా ప్రజలకు సరిపడా నీరు అందట్లేదంటే పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో ఊహించవచ్చు. ఎండల ప్రభావంతో తాటి ముంజలు, పుచ్చకాయలు, తాగు పానీయాలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని... గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీకి వైద్యాధికారులు చర్యలు చేపట్టి, వడదెబ్బ నుంచి తమను ఆదుకోవాలని గ్రామీణులు కోరుతున్నారు.

# జాగిలాల కోసం జాగ్రత్తలు




**రా.వా.ప్రతినిధి-గుంటూరు :** పోలీసు జాగిలాలకు సిబ్బందిదో సమానంగా జీతభత్యాలు, సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ వంటి అనేక సదుపాయాలు అందజేస్తున్నారు. వీటికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఎండాకాలం ఉష్ణోగ్రతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో వీటి సంరక్షణ బాధ్యతపట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారు.

విశ్వాసానికి, గ్రహణశక్తికి, వాసనలను కచ్చితంగా గుర్తించడంలోను శునకాలు పెట్టిందిపేరనే విషయం విదితమే. ప్రస్తుత పరిస్థితిలో పోలీసుశాఖ అనేక సవాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పోలీసు శాఖలో జాగిలాలకు (శునకాలు) ఎంతో ప్రాముఖ్యత ఉంది. జాగిలాలుగా శిక్షణ ఇస్తారు. ప్రధానంగా ట్రాకర్, స్నిఫల్ డాగ్స్ అనే రెండు రకాలకు చెందిన శు నకాలకు శిక్షణ ఇస్తుంటారు. ట్రాకర్ జాతికి చెందిన శునకం ఏదైనా నేరం, హత్య, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలో డాగ్ యొక్క హ్యాండిలర్ (మాస్టర్) ఆదేశాలను సారం నిందితుడి అడుగుజాడలు, అతడు వదిలేసిన వస్తువులు, అతడు తాకిన ప్రాంతాలు, వస్త్రాలు వాసన , చూసి హ్యాండిలర్ ఆదేశాల మేరకు నిందితుడు ఎంతవరకు వెళ్లాడో అంతదూరం వెళ్లి ఎంతమందిలో ఉన్నప్పటికీ అతనిని మాత్రమే గుర్తించగలుగుతుంది. ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రపంచ వ్యాప్తంగా సెక్యూరిటీ, సైనిక, రక్షణ శాఖలలో కూడ వీటి సేవలు ఉపయోగించుకుంటూ సంఘవిద్రోహ శక్తులను, మాదకద్రవ్యాలను కూడ పట్టుకోగలిగారు. చిత్తూరు పరిసర ప్రాంతంలో ఉర్రచందనం దొంగలను, వాటిని నిల్వఉంచిన ప్రాంతాలను కనుడోవడంలో కూడ వీటి పాత్ర ఎనలేనిదిగా చెప్పవచ్చు. స్నిఫల్‌డాగ్స్ వీటినే పరిభాషలో ఎక్స్‌ప్లోజివ్ డాగ్స్ అని అంటారు. వీఐపీల భద్రత, ఉగ్రవాదులు, తీవ్రవాదుల జాడలు కనిపెట్టేందుకు వీటి సేవలు వినియోగిస్తుంటారు. ప్రజాప్రతినిధులు సమావేశాలు జరిగే సందర్భంలో సభాప్రాంగణం, సభాస్థలిక వెళ్లి వచ్చే మార్గాలను ఎంతటి అత్యాధునిక కరెంటు పరికరాలు ఉన్నప్పటికీ ముందుగానే జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తారు. ఇటువంటి సందర్భాలలో ప్రేలుడు పదార్థాలు గుర్తించిన వెంటనే జాగిలాలు ఆగిపోయి హ్యాండిలర్‌కు సంజ్ఞద్వారా తెలియజేస్తాయి. పోలీసులకు సమాచారం అందించన వెంటనే ఎక్స్‌ప్లోజివ్ డాగ్‌లచే పరిశీలింపచేసి తదుపరి ఎలక్ట్రానిక్ డిటెక్టర్లను ఉపయోగిస్తారు. ప్రస్తుతం గుంటూరు అర్బన్ జిల్లాలో ఈ జాగిలాలు 50 కేసులలో నేరస్థలాలను పరిశీలించి, 25 కేసుల విషయంలో కీలక సమాచారం అందించాయంటే వీటి ఘనత ఏపాటిదో మనకు అర్ధమవుతుంది. గుంటూరు అర్బన్ జిల్లాలో స్నిఫర్‌డాగ్స్ స్వీచీ, రెమో, రోజు లనే మూడు ఉండగా, ట్రాకర్ డాగ్ షాడో ఒకటి మాత్రమే ఉన్నాయి. జాగిలాల హ్యాండిలర్స్‌గా ఎంతో నిష్ణాతులైన కె వేణుబాబు (పిసి 3950), పి నాగార్జున (పిసి 4618), ఎవిఆర్ ఆంజనేయులు (పిసి 4668), జివిఎస్ నాగకుమార్ (పిసి 4631) విధులను నిర్వర్తిస్తున్నారు.

## కళా తపస్వికి దాదాఫాల్కే అవార్డు

- **మే 3న రాష్ట్రపతి చేతులమీదుగా సత్కారం**
- **కళాత్మక చిత్రాల దర్శకునిగా విశ్వవిఖ్యాతి**



**న్యూఢిల్లీ :** శంకరాభరణం దర్శకుడు కే విశ్వనాథ్‌ను భారతీయ సినీరంగంలోని అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే వరించింది. కళాత్మక చిత్రాల దర్శకునిగా పేరొందిన కళాతపస్వి వచ్చేనెల 3న ఫాల్కే పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి అందుకోనున్నారు. దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారానికి ఎంపిక కావడం అద ృష్టంగా భావిస్తున్నానని, ఆ కాశీనాథుడే దిగి వచ్చి స్వయంగా అవార్డును ఇచ్చినట్లుగా ఉందన్నారు. ఈ అవార్డు కింద స్వర్ణకమలం, పది లక్షల నగదు అందజేస్తారు. కళాత్మక చిత్రాల దర్శకునిగా విశ్వనాథ్‌కు గొప్ప పేరుంది. శంకరాభరణం, సాగరసంగమం, సిరివెన్నెల, స్వాతిము త్యం, స్వాతికిరణం వంటి సంగీత, న ృత్య ప్రధాన చిత్రాలతో ఆయన దేశవిదేశాల్లో ఖ్యాతిని గడించారు. 1930 లో జన్మించిన కాశీనాథుని విశ్వనాథ్ 1965 నుంచి సినిమాలకు దర్శకత్వం వహిస్తున్నారు. సుమారు 50 చిత్రాలను ఆయన రూపొందించారు. పాత్రోచిత సంభాషణ, సహజత్వం ఉట్టిపడే కెమెరా పనితనం, అన్నిటికి మించి వీనుల విందైన సంగీతం ఆయన సినిమాల ప్రత్యేకత. సామాజిక సమస్యలకు సంగీత నాట్యాలను మేళవించి ఆయన తీసిన సినిమాలు అనితరసాధ్యం. అన్నీ సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ చిత్రాలు కావడం మరో విశేషం. కథాకథనాలు ఏవైనా మనిషిలోని మంచితనానికి పట్టం కట్టాలన్నదే ఆయన లక్ష్యం. సినిమాల అభివ ృద్ధికి ఆయన చేసిన క ృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. ఆయన సినిమాలకు 5 జాతీయ బహుమతులు, 20 నంది అవార్డులు, 10 ఫిలింఫేర్ అవార్డులు లభించాయి. ఫిలింఫేర్ జీవనసాఫల్య పురస్కారం కూడా విశ్వనాథ్ అందుకున్నారు. 59వ ఆస్కార్ అవార్డులకు ఆయన తీసిన స్వాతిముత్యం విదేశీ చిత్రాల క్యాటగిరీలో భారత్ తరపున అధికారిక ఎంట్రీగా నమోదైంది.

**విశ్వనాథ్‌కు గవర్నర్ అభినందనలు**

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకి ఎంపికైన కళాతపస్వీ కే విశ్వనాథ్‌కు గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ అభినందనలు తెలిపారు. దక్షిణ భారత చలనచిత్ర రంగానికి, ప్రధానంగా తెలుగు సినిమా పరిశ్రమకు ఆయన అమోఘమైన సేవ చేశారని కొనియాడారు..

**విశ్వనాథ్‌కు సీఎం ప్రశంస**

ప్రముఖ దర్శకుడు, కళాతపస్వి కే విశ్వనాథ్‌కు ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. కేవలం తెలుగు సినీ పరిశ్రమకే కాకుండా భారతీయ సినిమాకు గొప్ప గౌరవం తెచ్చిపెట్టిన విశ్వనాథ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు సంపూర్ణంగా అర్హుడని ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. భారతీయ సంగీత, న ృత్యకళకు, సంప్రదాయాలకు అద్దంపట్టి, వాటి ఔన్నత్యాన్ని పెంచే చిత్రాలు రూపొందించి ఉత్తమాభిరుచిని చాటుకున్న విశ్వనాథ్.. భావితరాలకు ఆదర్శమని సీఎం ప్రశంసించారు.

## ఢిల్లీలో బీజేపీ విజయ భేరీ

**మూడోసారి ఎంసీడీ కైవసం**

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ వరుసగా మూడోసారి విజయ దుందుభి మోగించింది. హస్తినలోని మూడు కార్పొరేషన్లపై పట్టు నిలబెట్టుకుని, ఆప్, కాంగ్రెస్‌లను చావుదెబ్బ తీసింది. మొత్తం 272 వార్డులకు గాను 270 వార్డుల్లో ఎన్నికలు జరగ్గా కాషాయ దళం 181 చోట్ల విజయ కేతనం ఎగరేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 48 వార్డుల్లో గెలిచి రెండో స్థానంలో, 30 వార్డులతో కాంగ్రెస్ మూడో స్థానంలో నిలిచాయి. బీజేపీకి దక్షిణ మున్సిపల్ కార్పొరేషన్ (ఎస్‌డీఎంసీ)లో 70, ఉత్తర ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డీఎంసీ)లో 64, తూర్పు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఈడీఎంసీ)లో 47 వార్డులు దక్కాయి. ఆప్ ఎస్‌డీఎంసీలో 16, ఎన్‌డీఎంసీలో 21, ఈడీఎంసీలో 11 చోట్ల గెలవగా, కాంగ్రెస్ ఈ మూడు చోట్లా వరుసగా 12,15,3 వార్డులతో గెలిచింది. ఇతరులు 11 వార్డుల్లో విజయం సాధించారు. జరిగిన ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. అభ్యర్థుల మృతితో రెండువార్డుల్లో ఎన్నికలు వాయిదాపడ్డాయి. 2012 నాటి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 138 వార్డులను కైవసం చేసుకుంది.

# మిర్చి రైతుల కన్నీరు

- పతనమైన ధరలు
- కోల్డ్ స్టోరేజీల్లో నిల్వలు



**రా.వా.ప్రతినిధి-అమరావతి :** ఈ ఏడాది మార్కెట్‌లో మిర్చి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంట చేతికి వచ్చే సమాయానికి ధరలు ఒక్కసారిగా పతనం కావటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ. 15 వందల సహాయం తమకు ఎలాంటి ప్రమోజనం ఉండదని అధిక శాతం రైతులు అభిప్రాయ పడుతున్నారు. దీంతో మిర్చిని కోల్డ్ స్టోరేజీల్లో నిల్వచేసుకునేందుకు మిర్చి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. శీతల గిడ్డంగుల వద్ద స్థానిక రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రనికి చెందిన రైతుల వెతలు చెప్పనవవి కాకుండా పోతున్నాయి. పరిస్థితులను చూస్తుంటే మిర్చి రైతుల కష్టాలు ఇప్పట్లో తొలగేలా కనిపించటంలేదు ప్రస్తుత సంక్షోభం నుంచి గట్టేక్కే మార్గం కనిపించక రైతులు విలవిలలాడుతున్నారు. పంటసాగుకు తెచ్చిన అప్పుల ఒత్తిళ్లు తాళలేక ఇప్పటికే కొంతమంది సన్న, చిన్నకారు రైతులు అయినకాడికి తెగనమ్మకున్నారు. ఎక్కువ మంది రైతులు ధర పెరుగుతుందన్న ఆశతో శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకుంటున్నారు. నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో 15 శీతల గిడ్డంగులున్నాయి.వీటిలో 20 లక్షల టిక్కీలు ఉన్నాయని అంటూన్నారు. ఇంకా రైతులు వద్ద అధిక సంఖ్యలో టిక్కీలు ఉన్నాయి. శీతల గిడ్డంగుల అవసరాలను తెలుసుకున్న కంచికచర్ల మండలం, కీసర వద్ద మూతబడిన శీతల గిడ్డంగిని యజమానులు ప్రారంభించారు. దీంతో మిర్చి టిక్కీలు వెల్లువలా వస్తున్నాయి. గిడ్డంగి ఆవరణంతా మిర్చి వాహానాలతో కిక్కిరిసిపోతోంది. వారం రోజుల నుంచి ఇదే పరిస్థితి.

## హింసాత్మక జోన్లలో బాలలు..!

**జువైనల్ చట్టాలను అమలు చేయండి**

**నోబెల్ బహుమతి గ్రహీత సత్యార్థి పిలుపు**

**కోల్‌కత్తా :** బాలలను అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న కుండా చేసేందుకు జువైనల్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని నోబెల్ బహుమతి గ్రహీత సత్యార్థి పిలుపునిచ్చారు. జువైనల్ చట్టం పకడ్బం ధీగా ఉందని దాన్ని అమలు చేయడం తక్షణ అవసరమన్నారు. దీంతో బాలల హక్కులను పరిరక్షించవచ్చని సత్యార్థి మీడియాకు తెలిపారు. బాల నేరస్తులు పెరగటానికి కారణం అడిగిన విలేకరులకు ఆయన పై విధంగా సమాధానం చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా 230 మిలియన్ల బాలలు హింసాత్మక జోన్లలో పనిచేస్తున్నారన్నారు. ఐక్యరాజ్యసమితి దీనిపై అత్యున్నత కమిటీ నియమించాలన్నారు. బాల నేరస్తులు రక్షణ కోసం ఎదురు చూస్తున్నారని, జువైనల్ చట్టాలను సక్రమంగా అమలు చేస్తే సమాజం యువత్తూ మారుతుందన్నారు. పాకిస్తాన్‌కు చెందిన మలాల యూసఫ్‌తో 2014లో ఆయన నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. బాలలకు నిర్భంధ విద్య అమలు చేసి, మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తే పిల్లలు బానిసలుగా, వ్యభిచారులు, హింసాత్మక ఘటనల్లో పాల్గొబోరన్నారు. ఇప్పటికే సమాజ ప్రభావం వారిమీద పడి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొని బాధితులుగా మారిన బాలలపై నిందలు వేయకండని ఆయన ఆర్జించారు. మత ఊరేగింపు కార్యక్రమాల్లో పిల్లలతో ఆయుధాలు పట్టిస్తున్నారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

# మామిడితో సేదతీరండి







పండ్లలో రారాజు మామిడిపండు. భారతదేశపు ఫలమైన మామిడి పండు. ప్రపంచ దేశాలన్నింటికి మంచి రుచుల్ని అందిస్తుంది. నిజానికి మనదేశపు వాతావరణంలో వచ్చే పండు మామిడి, అటువంటి వాతావరణం చాలా విదేశాలలో కనిపించదు. అయినా అక్కడి ప్రజలు మామిడిపండుకోసం అలా ఎదురుచూస్తున్నారంటే అందులో ఉన్న విశేషం అర్థం చేసుకొవచ్చు.

భారతదేశంలో వెయ్యికిపైగా మామిడిరకాలు లభ్యమవుతున్నాయి. అయితే వీటిలో ఒక పాతికరకాల మామిడిపండ్లును మాత్రమే విరివిగా పండిస్తున్నారు. వీటి రుచులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారుతుంటాయి. వీటిని ప్రాంతీయంగా ఇష్టపడేవారున్నారు. అయితే అందరికీ అందుబాటులో ఉన్నవి, అందరికీ రుచిపరంగా నచ్చేవి ఉంది ఆంధ్రప్రదేశ్‌లోనే , బంగినపండ్లుకు అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. ఆంధ్రలో 50 లక్షల ఎకరాలకుపైగా విస్తరించిన మామిడితోటల్లో దాదాపు 25 నుంచి 30 లక్షల టన్నుల బంగినపల్లి మామిడిపండ్లు ఉత్పత్తి అవుతున్నాయి. అతిపెద్ద మామిడిపండ్ల మార్కెట్ విజయవాడలోనే ఉంది.



మామిడిపండును శుభం కలిగించే పండుగా భావిస్తారు. మామిడి ఆకులు తోరణాలుగా కట్టినా, ముత్తయిదువులకు మామిడిపండ్లు వాయనాలుగా ఇచ్చినా దాని పరమార్థం అందరి ఇళ్ళలో సుఖశాంతులు వెల్లివిరియాలని, మామిడిపండ్లు తీసుకెళ్ళి ఇవ్వగానే ఇంటి వాతావరణం మారిపోతుంది. పిల్లలు ప్రశాంతమవుతారు. వయసుమళ్ళినవారు ఆశగా ఆ పండ్లవైపు చూస్తారు.

ఆంధ్రప్రదేశ్‌తో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలలో లభించే మరో రుచికరమైన వెరైటీ తోతాపురి, పండు కింద భాగంలో చిలకముక్కులా వంపు కనిపిస్తుంది. ఇది పూర్తిగా పండకముందే తినాలి. మన రాష్ట్రంలో మాత్రమే విరివిగా లభించేది కొబ్బరి మామిడి, కొత్తపల్లి కొబ్బరిగా దేశంలో గుర్తించే ఈ మామిడిని పచ్చిగానే ఉప్పు, కారం అద్దుకుని తింటారు. ఇటువంటి పండ్లలోనే కొన్ని కిరోసిన్ వాసనను, టర్పంటైన్ వాసనను కలిగినవి ఉన్నాయి.

మామిడిపండ్ల పెంపకంలో ఆంధ్రప్రదేశ్‌లో నూజివీడు మాదిరిగానే ఉత్తరప్రదేశ్‌లో మలీహాబాద్‌లు ప్రసిద్ధి. ప్రస్తుతం కర్ణాటకలోని కైరగవాలు అనే గ్రామంలో వెరైటీ మామిడిపండ్లు పండుతున్నాయి. కర్నాటక గ్రామంలో దొరికే ఒక మామిడిని ముసాంబిక మామిడి అంటారు. ఇది బత్తాయి పండు రుచిలాగా ఉంటుంది. ముజు అనేది నిమ్మకాయరంగులో లభించే మామిడి, దీనిపై చర్మం చాలా పలుచన. టెంకె మరీ పెద్దదికాదు. మంజీలీపసంద్ అనే మామిడిపండు కుళ్ళిపోదు. నిదానంగా సైజు తగ్గుతుంది. కాని కుళ్ళిపోకుండా వుండటం దీని ప్రత్యేకత.

పశ్చిమ బెంగాల్‌లో పెంచే వాటిని హిమసాగర్ మామిడి అంటారు ఈశాన్య భారతదేశపు మామిడిపండ్ల రుచులు భిన్నమైనవి. మనదేశంలో నిమ్మకాయ సైజునుండి రెండు అరచేతులు మధ్య ఇమదనంత సైజువరకు ఉండే మామిడిపండ్లు లభిస్తాయి. 200 గ్రాముల నుండి 2 కిలోల బరువుతూగే మామిడిపండ్లను పండిస్తున్నది గంగాతీరంలో మొఘలాయి పాలకుల ప్రోత్సాహం, గంగానది తియ్యదనం కలగలిపి ఎన్నోరకాల రుచికరమామిడి పండ్లకు నిలయమైంది. మలీహాబాద్, అలీఫ్‌లైలా, హుస్నారా, లైలామజ్ను, హర్‌దిల్ అజీజ్, హెరేయయత్ , బెనజీర్ , మర్కెర, నూర్జహన్ వంటి ఎన్నో కొత్తరకాల మామిడులను పండిస్తున్నారు.మామిడిపండ్లు కేవలం రుచికి మాత్రమే కాదు. వీటివల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుకూడా దక్కుతాయి.పచ్చికాయల్ని తినడంవల్ల ఎముకలు దృఢంగా ఉంటాయని అనేక పరిశోధనల్లో తేలింది. వీటిలో విటమిన్ ఎ,సిలుఅధికంగాఉండటమేఇందుకుకారణం.మామిడిపండ్ల లోని పొటాషియం ఎముకల్ని సపోర్ట్ చేసే కండరాలు ఎడుగుదలకు సహకరిస్తుంది.వీటిలో ఉండే అత్యధిక పీచు సక్రమంగా జీర్ణం కావడానికి, వ్యర్థాలను వెలికితీయడానికి ఉపకరిస్తుంది.ఈపీచురక్తంలోకొలెస్ట్రరాలస్థాయిలు తగ్గడానికి కూడా సహకరిస్తుందని పరిశోశనలు పేర్కొంటున్నాయి.



మామిడిపండ్లలోని విటమిన్ సి,ఎ.లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చెయ్యడంలో కూడా ఎంతగానో సహకరిస్తాయి.


మామిడిలో అత్యధిక సహజ చక్కెరలు ఉన్నప్పటికీ టైప్ 1, టైప్ 2 దయాబెటిస్‌గల వారిలో బ్లడ్ షుగర్ స్థాయిలు తగ్గించడంలో అనుకూల ప్రభావం చూపుతున్నాయనేది కొన్ని పరిశోధనల సారాంశం. అయితే వీళ్ళు తినే పాటించాలి.మామిడిపండ్లలో ఉండే



పాలిఫెనోలిక్‌పదార్థాలుక్యాన్సర్‌తోపోరాడేగుణాన్నికలిగివుంటాయని కొన్ని అధ్యయనాల్లో గుర్తించారు. ఆక్సిడేటివ్ ఒత్తిడి కణాల్ని తగ్గించడంలో ఈ పదార్థాలు సాయపడతాయి. అసాధారణ ప్లేవనాయిడ్లు, పాలిఫెనాల్స్,అత్యధిక బెటాకెరోటిన్‌లు, బ్రెస్ట్‌క్యాన్సర్, కలోన్‌క్యాన్సర్, లుకేమియా, ప్రొస్టేట్ క్యాన్సర్‌లను అడ్డుకోవటంలో సహకరిస్తాయి. ఈ పండ్లలో ఉండే పొటాషియం హార్ట్‌బీట్‌ను సక్రమంగా నియంత్రణలోఉంచిరక్తపోటునుక్రమబద్ధీకరిస్తుంది.మామిడి పండ్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయనే జాబితాలో పేర్కొన కారణాల్లో ముఖ్యమైనది. వీటిలో మిగతా పండ్లతో పోల్చితే గ్లైకామిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటమే అంటే మామిడిపండు తిన్నాక గ్లూక్‌జోస్థాయిలు ఎక్కువగా పెరగవు. అయితే తరచూ తింటే కొంతమందికి ఇబ్బందే.









## సచివాలయంలో ప్లేస్కూలు



రా.వా.ప్రతినిధి-అమరావతి : తాత్కాలిక సచివాలయంలో పిల్లలకోసం ప్లేస్కూలు ఏర్పాటు చేశారు. వేసవి సెలవుల కారణంగా ఇంట్లో చిన్న పిల్లలను వదలిరావడం కష్టంగా ఉన్న ఉద్యోగినులకు ఈ ఏర్పాటు సంతోషాన్నిచ్చింది. ఇందుకోసం ప్రభుత్వం ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లను, ఇద్దరు ఆయాలను నియమించింది. ప్రస్తుతం 27 మంది చిన్నారులు తమ కేంద్రంలో ఉన్నట్లు అంగన్‌వాడీ టీచర్ జ్యోతి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ప్లేస్కూలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సచివాలయంలోని అన్ని బ్లాకుల వారు వినియోగించుకుంటున్నారన్నారు.

కూల్ ... కూల్‌గా..

## నల్లద్రాక్ష జ్యూస్



**కావలసినవి :** నల్లద్రాక్షలు - అరకేజీ, బ్లాక్ సాల్ట్ - రెండు చిటికెళ్ళు, నిమ్మరసం - ఒక టీస్పూన్, పంచదార లేదా బెల్లం పొడి - సరిపడా, నీళ్లు- తగినన్ని

**తయారీ :**

* నల్లద్రాక్షలను శుభ్రంగా కడగాలి . తరువాత బ్లెండర్‌లో వేసి మెత్తగా అయ్యే వరకు బ్లెండ్ చేయాలి.
* జ్యూస్‌ను స్ట్రెయినర్‌లో పోసి వడకట్టాలి . గుజ్జును స్పూన్‌తో వత్తితే మిగిలిన జ్యూస్ దిగుతుంది.
* ద్రాక్ష జ్యూస్‌ను రుచి చూసి తియ్యగా లేకపోతే పంచదార లేదా బెల్లం పొడి కలపాలి పులుపు కావాలంటే నిమ్మరసం కలపాలి.
* తయారైన జ్యూస్‌ను గ్లాసుల్లో పోసి చిటికెడు బ్లాక్ సాల్ట్ చల్లి వెంటనే తాగేయాలి. కావాలంటే చివర్లో ఐస్‌క్యూబ్స్ వేసుకోవచ్చు.
* పైన ద్రాక్ష, పుదీనా ఆకులతో అలంకరిస్తే చూసేందుకు కూడా యమ్మీయమ్మీగా ఉంటుంది.

# తమిళ రైతుల ఆందోళన దేశానికే అవమానం

ప్రభుత్వాలు రైతులను ఎంత నికృష్ట స్థితిలోకి నెట్టాయో తమిళరైతు నిరసనలు తెలుపుతున్నాయి. అన్ని ప్రభుత్వాలు కల్లబొల్లి కబుర్లు చెప్పి అన్నదాతను నిలువునా ముంచుతున్నాయి. వారి కష్టాన్ని ప్రకృతి తోపాటు,పాలకులు బుగ్గిచేస్తున్నారు. సకల జనాలకు అన్నం పెట్టే రైతులను ఆదుకోవాల్సిన రాజకీయ నాయకులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. **మనిషన్నవాడు ఎలాంటి పరిస్థితుల్లో తాకటానికి కూడా అసహ్యపడే మూత్రాన్ని తాగుతామన్నా, అశుద్ధాన్ని తింటామన్న కదలికలేని కేంద్ర ప్రభుత్వం తీరును ప్రతిమనిషి గర్హించి తీరాలి. అయితే ఉరితాడుకు వేలాడుతూ, లేదంటే ఇలా వీధుల్లో ప్రదర్శనలు ఇస్తూ ...రైతు దైన్యస్థితిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని ఆలంబనగా నిలవాలి.**

బీజేపీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలోనే దేశంలోని రైతుల తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని నరేంద్ర మోడీ 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో హోరెత్తించారు. ఆయన అధికారం చేపట్టి రెండున్నర ఏళ్లకు పైగా గడిచింది. ఇప్పటి వరకూ ఆదిశగా ఆయన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.దేశంలో కరవుతో అనేక ప్రాంతాలు అల్లాడి పోతున్నాయి. అక్కడి రైతాంగాన్ని, జనాన్ని ఆదుకునేందుకు ఎటు వంటి చర్యలు చేపట్టడం లేదు. పైగా కరవు పరిస్థితులతో అల్లాడి పోతున్న తమిళనాడు రైతులు జంతమంతర్ వద్ద 41 రోజులపాటు వివిధ రూపాల్లో ఆందోళన చేశారు. అర్థనగ్నంగా , ముప్పావు నగ్నంగా ఆందోళన



చేసినా కేంద్రంగానీ , రాష్ట్ర ప్రభుత్వంగానీ పట్టించుకోకపోవడంతో వారు చివరకు తమ మూత్రాన్ని వారే తాగారు. అప్పటికీ కదలిక రాకపోవడంతో తమ అశుద్ధాన్ని తామే తింటామని కూడా హెచ్చరించారు. అయినా వారి గోడు వినడానికి కూడా కేంద్ర సర్కారు ఇష్టపడలేదు. కనీసం తమ బాధలు చెప్పకొనేందుకు కూడా వారికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వారితో మాట్లాడినా వారికి ఎలాంటి హామీ ఇవ్వలేదు. వారి ఆందోళన రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించడంతో చివరకు తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి ఢిల్లీ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించడానికి హామీ ఇచ్చారు. దీంతో ఆ రైతులు తమ ఆందోళనను తాత్కాలికంగా విరమించిన విషయం తెల్సిందే.

తమిళనాడులో వరుసగా రెండేళ్లు కరవు పరిస్థితులు నెలకొనడంతో పంటలె బాగా దెబ్బతినియ రైతులు పూర్తిగా దివాళాతీశారు.


## నేతల చర్మదళసరికి తార్కాణం

చేసిన అప్పులు తీర్చలేని దుస్థితిలో గత ఆరు నెలల్లో 150 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఐదెకరాలలోపు భూమున్న రైతుల పంటల రుణాలను (రెండువేల కోట్లు0 తమిళనాడు ప్రభుత్వం మాఫీ చేసింది. చిన్న పెద్ద రైతులన్న తేడా లేకుండా రైతులందరి పంట రుణాలను మాఫీ చేయాలని మద్రాస్ హైకోర్టు ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. **పంట రుణాలను పూర్తిగా రద్దు చేయడంతోపాటు కనీస మద్దదు ధరను రెండింతలు చేయాలని , రోజు రోజుకు పెరిగిపోతున్న ఎరువుల ధరలను తగ్గించాలని తమిళ రైతుల ప్రధాన డిమాండ్లు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమే. అయినా స్పందించడం లేదు.** జయలలిత మరణానంతరం వర్గాలుగా, పార్టీలుగా చీలిపోయిన తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, పదవుల పరిరక్షణలో బిజీబిజీగా ఉన్నది. రైతుల బాగొగులను పట్టించుకునే పరిస్థితిలో లేదు. రైతుల పరిస్థితి ఒక తమిళనాడులోనే దారుణంగా లేదు. కాస్తా అటూఇటూగా దేశమంతా ఇలానే ఉంది. కేంద్రం సకాలంలో స్పందించకపోతే ఒక తమిళనాడు రైతులే కాదు, అన్ని ప్రాంతాల రైతులు ఐక్యమై ఆందోళన చేసే అవకాశం లేకపోలేదని రైలు సంఘాల నేతలు, వామపక్షాలు హెచ్చరిస్తున్నాయి.

**- హుస్సేన్**

# వాగాడంబరమే...ఉపకారం శూన్యం...





**కేంద్ర ఉత్తర్వులతో రాష్ట్రానికి మరో రూ.36,835. 43 కోట్ల నష్టం**

ఈ రాష్ట్రానికి చెందిన ఇద్దరు అతిముఖ్యపదవుల్లో ఉన్నారు. వారు కేంద్ర సమాచార మంత్రి వెంకయ్యనాయుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.వారిపై ఆంధ్రప్రదేశ్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. అయితే వారు చెబుతున్న మాటలకు చేతలకు అసలు పోలిక ఉండటంలేదు. రాష్ట్రానికి చెందిన వెంకయ్యనాయుడు మాట్లాడితే ప్రధాని మోడీని పొగుడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ఎన్‌డీఏ ప్రభుత్వం విపరీతమైన ప్రాముఖ్యతనిస్తూ, రాష్ట్రానికి భారీ మేళ్లు చేస్తుందని చెవులు చిల్లులు పడేవరకు ప్రచారం చేయడం లేదంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన పరస్పరం పొగడుకోవడం. అంతేకాని ప్రజాక్షేమం, రాష్ట్ర పురోభివృద్ధి, రాష్ట్ర విభజన చట్టంప్రకారం ఆంధ్రాకురావాల్సిన , తెలంగాణ లోని ఆస్తుల్లో భాగం ఇవేమీ పట్టడంలేదు. రాష్ట్రానికొచ్చి వాగాడంబరం ప్రదర్శించడమే జరుగుతోంది తప్ప తెలుగువాడు ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్నా ప్రయోజనం శూన్యం. మూడేళ్లుగా అనేక సార్లు ఢిల్లీని సందర్శించిన చంద్రబాబు రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఉమ్మడి ఆస్తుల్లో రావాల్సిన 58 శాతం వాటాల సంగతి ప్రస్తావించిన దాఖలాలు లేవు. కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఏరాష్ట్రంలో ఉన్న ఆస్తులు ఆరాష్ట్రానివే అంటే ఇద్దరు నాయుళ్లు మౌనం వహించడం ప్రజలను వేధిస్తోంది. ఇప్పటికే 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌ను భరిస్తున్న రాష్ట్ర ప్రజలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు రూ. 36,835 .43 కోట్ల విలువగల ఆస్తులు కోల్పోనున్నారు. నిజానికి జనాభా ప్రాతిపథికన 58 శాతం వాటా రావాల్సి ఉంది. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కావడంతో అక్కడ అటవీ అకాడమీ, మానవవనరుల అభివృద్ధిసంస్థ, సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ, ఏపీ ఉర్దూ తెలుగు, సంస్కృత అకాడమీలు, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, ఏపీ వక్ఫ్ బోర్డు, ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ ఎస్సీ, ఎస్టీ, ఏపీ ఉమెన్స్ కమిషన్, డాక్టర్ వైఎస్సార్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లాంటి సంస్థల్లో వాటా దక్కవలసి ఉంది. ఇన్ని కోల్పోతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి మౌనంగా ఉండటం పార్టీ వర్గాలను, మేథావులు, అధికారులు, ప్రజలను అమితంగా వేధిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కోరుకుంటున్నారు.

**-బోస్**

# రుచికి-శుచికి హనుమంతరావు హోటల్

**రావా ప్రతినిధి, రాయపూడి :** రాజధాని ప్రాంతంగా రాయపూడి పెనుమార్పులకు లోనవుతోంది.దానిలో భాగంగా సీడ్‌యాక్సిస రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిన్న మొన్నటివరకు పాడిపంటలతో పల్లెగా ఉన్న రాయపూడిలో కూరగాయల కొట్లు కూడా ఉండేవికావు. టిఫిను సెంటర్లు అంతంత మాత్రమే అయితే ఇప్పుడు రాయపూడిలో ఎస్‌ఎం సూపర్ మార్కెట్ నెలకొల్పారు. దీంతో వినియోగదారులు విజయవాడకు వెళ్లి సరకులు తెచ్చుకునే అవసరం లేకుండా పోయింది. ఊరిలో భోజనహోటళ్లు ఉండేవి కావు. అయితే మూడు నెలల క్రిందటే కోనూరు హనుమంతరావు హోటల్‌ను ప్రారంభించారు. 22 ఏళ్లగా టిఫిన్ సెంటరు నడుపుతున్న హనుమంతరావు, రాజధాని ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న వర్కర్లకోసం



హనుమంతరావు



సాంబశివరావు

కాంట్రాక్టర్ అభ్యర్థన మేరకు భోజన హోటల్‌ను కూడా నిర్వహిస్తున్నామన్నారు. 10 మందితో ప్రారంభించగా ప్రస్తుతం మూడు నెలల్లో పూటకు 70 మంది వర్కర్లు వస్తున్నారని, అంతేకాకుండా ప్రయాణీకులు కూడా భోజనాలకు వస్తున్నారన్నారు.

హోటల్‌లో పనివారు లేరని ఉదయం నాలుగు గంటల నుంచి అన్ని రకాల టిఫిన్లు, మధ్యాహ్నా, రాత్రి భోజనాలను స్వయంగా తన భార్య ఉషారాణి వండుతారన్నారు. శ్రేష్టమైన వంట సరుకులను విజయవాడ నుంచి తాజా కూరగాయలు రైతుబజారు నుంచి తెస్తునా న్నమన్నారు. నరసరావుపేట నుంచి బియ్యం కొనుగోళ్లు చేస్తున్నామని హనుమంతరావు తెలిపారు.

బావమరిది పాలా సాంబశివరావు పనులు సాయం చేస్తుంటారన్నారు. ఎన్నో ఏళ్లుగా టిఫెను సెంటరు నడుపుతున్న హనుమంతరావు తక్కువ రేట్లకే రుచికరమైన ఆహారాన్ని అందిస్తు న్నామని, కష్టమర్ల ఆరోగ్యం దృష్ట్యా వంటలకు మినరల్ వాటర్‌ను మాత్రమే వాడుతున్నా మన్నారు. రెండెకరాల జరీబు భూములో అరెకరం భూ సమీకరణానికి ఇవ్వలేదని, ఉన్న దానిలోనే ముగ్గురు పిల్లలను చదివిస్తున్నామన్నారు. ప్రస్తుతం చిన్న చిన్న ఫంక్షన్లకు కేటరింగ్ అడుగుతున్నారని వారికి కూడా సప్లై చేస్తున్నామన్నారు.

# మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| జనరల్ స్టోర్స్ | శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| | ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| | ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| | తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| | దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |
| రియల్ ఎస్టేట్ | శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| | వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| | క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| | నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| | రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |
| రెస్టారెంట్స్ | గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| | బిర్యానీస్ | విజయవాడ | ------ | 7032202222 |
| | శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| | అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| | చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| ఎలక్ట్రికల్ వర్క్స్ | ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| | న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| | స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| | గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎస్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| | ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| | చైతన్య గోదావరి | | | |
| | గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| | లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |
| సెలూన్ షాప్ | స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| | వెస్టన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |
| జ్యూయలర్స్ | లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| | రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |



# రహదారుల నిర్మాణాలకు సహకరించండి

**రా.వా.ప్రతినిధి-రాయపూడి:** అమరావతి నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి రాజధాని ప్రజలు సహకరించాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కోరారు. రాయపూడి సీఆర్‌డీఏ యూనిట్ కార్యాలయంలో లాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించారు. అవగాహనా సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడే ఇచ్చిన భూములకు అర్థం ఉంటుందని అమరావతి నిర్మాణంలో ఎవరిని ఇబ్బందులకు గురిచేయకుండా నిర్మాణాలు చేస్తామని చెప్పారు. అదే విధంగా రాయపూడి గ్రామం నుంచి వెళ్లే రోడ్డు నిర్మాణానికి కొందరి గృహాలు తొలగించాల్సిన అవసరం ఉందని వారికి అందుకు తగిన నష్టపరిహారాన్ని అందించేదుకు ప్రభుత్వం సిద్ధమని తెలిపారు. అనంతరం జిల్లా సంయుక్త పాలనాధికారి కృతికా శుక్లా మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో భాగంగా, గృహాలు కోల్పోతున్న వారికి రెట్టింపు పరిహారం ఇస్తామని, అదేవిధంగా రవాణ ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు కూడా అందిస్తామన్నారు.

ఈ ఒప్పందానికి కొందరు సుముఖత చూపగా చాలామంది తమకున్నది కొద్ది స్థలం మాత్రమేనని ఇతర ప్రదేశాల్లో ఎక్కడా భూమి లేదని అందుకే తమ ఇళ్లను తొలగించడానికి వీలులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ డిజైనింగ్ అధికారి నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ రెంటపల్లి నాగమణిమ్మ, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, జెడ్పీటీసీ సభ్యుడు బెజవాడ నరేంద్ర బాబు, డిప్యూటి తహసీల్దార్, ఉమారాణి,రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ కృతికా శుక్లా , పక్కన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

- రాయపూడి గ్రామస్థులను కోరిన ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్
- గృహాలను కోల్పోయే వారి నుంచి భిన్న స్వరాలు

## అంకిత భావంతో పనిచేయ్యండి

### డిప్యూటి సిఎం చినరాజప్ప



**రా.వా.ప్రతినిధి, కోనసీమ -జిఎన్.రావ్ :** ద్రుపద మహారాజు ప్రతిష్ఠించిన పురాతన శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీచెన్నమల్లేశ్వర, చెన్నకేశవస్వామి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్, ధర్మకర్తలు పదవీ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న దేవాలయాలు అన్నింటినీ పునరుద్ధరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రజల్లో భక్తిభావం పెరిగేలా అన్నిచర్యలు తీసుకుంటామని దీని ద్వారా శాంతిభద్రతలు నెలకొని రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మంత్రి అన్నారు. ట్రస్టు బోర్డుకు ఎంపికైన సభ్యులు అంకితభావంతో పనిచేసి దేవాలయాల అభివృద్ధి కృషిచేయాలని మంత్రి సూచించారు.

## శ్మశాన వాటిక పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**రా.వా.ప్రతినిధి,కోనసీమ -జిఎన్.రావ్ :** అమలాపురం పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న హిందూ స్మశానవాటికలో జరుగుతున్న నిర్మాణ పనులను ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మెట్ల రమణబాబుతో కలసి మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ పరిశీలించారు. జూన్ నెల మొదటి వారానికి స్మశానవాటిక ఉపయోగపడేలా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నిర్మాణ సిబ్బందిని ఆదేశించారు. అలాగే శివుడి బొమ్మను ఆ ప్రాంతంలో ఎక్కడపెట్టాలన్న విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట పట్టణ టీడీపీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, మున్సిపల్ విప్ నల్లా స్వామి, అల్లాడ సోంబాబు, ఆశెట్టి ఆదిబాబు, వలవల శివరావు, చెరుకూరి సాయిరామ్, భాస్కర్ల రామకృష్ణ, చిక్కాల ముద్దుబాబు, చింతలపూడి సత్తిబాబు, రేకపల్లి సూరిబాబు, భావిశెట్టి నాగబాబు తదితరులు ఉన్నారు.

## నమూనా నగరమే ఆదర్శ ప్రాయం

(మొదటిపేజీ తరువాయి)

మీటర్లలో 35 చదరపు కిలో మీటర్లు పంటలు పండే భూమి ఉంది. పదిలక్షల మందికి సరిపడే ఆర్గానిక్ కూరగాయలు అంటే మనిషికి అరకిలో కూరలు, పండ్లు ఈ ప్రాంతంలో పండుతాయి. పంటలు పండే భూమిని, నీటి కోసం వదలి వేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ రోమి ఖోస్లాతో సంప్రదించి అమరావతికి చెస్‌బోర్డు లాంటి నమునాలతో నిర్మించాలన్నారు. అంటే చదరంగ బోర్డులో ఉండే నలుపు గళ్లను హరిత వనంగాను, తెలుపు గళ్లలో భవన నిర్మాణాలు చేపట్టవలసిందని కోరామని విక్రం సోనీ తెలిపారు. ప్రస్తుతం వేసవికాలంలో పగటి ఉష్ణోగ్రత 45 డిగ్రీల వరకు ఉంటుందని, దీనివల్ల గాలి పైకి వెళ్లుంది. హరిత వన బ్లాకులుగా నిర్మించడం, కృష్ణానదీ పరీవాహకప్రాంతం వల్లా చల్లనిగాలి వీచి 5 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గుతుందన్నారు. హరితవనాల మధ్య నిర్మాణాలు చేపట్టడం ద్వారా దాదాపు 10 డిగ్రీల ఉష్ణోగ్రతను తగ్గించవచ్చున్నారు.

## మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంకు గుండెపోటు

**కరాచి :** భారత్‌కు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, ముంబై పేలుళ్ల సూత్రధారి, అండర్‌వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంకు గుండెపోటు వచ్చినట్లు సమాచారం. పాకిస్తాన్‌లో తలదాచుకుంటున్న దావుద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కరాచీలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో దావుద్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. మరోవైపు దావుద్ క్షేమంగానే ఉన్నాడని తనకు ఎలాంటి గుండెపోటు రాలేదని ఓ జాతీయ పత్రికతో చోటాషకీల్ చెప్పాడు. అతని ఆరోగ్యం పై వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. మరో అనధికారిక ప్రకటన ప్రకారం దావూద్ ఇబ్రహీంకు తీవ్రమైన పక్షపాతం రావడం ఆతర్వాత గుండెపోటు రావడంతో హాస్పిటల్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బ్రెయిన్ ట్యూమర్ కూడా ఉండటంతో వైద్యులు సర్జరీ చేసినా ఫలితం లేకపోయిందని సమాచారం. అయితే దావూద్ పరిస్థితిపై భారత ఇంటెలిజన్స్ విభాగం దగ్గరగా సమీక్షిస్తున్నట్లు సమాచారం.

# కార్మికుల దినోత్సవం మేడే





కార్మిక శక్తికి ఎదురులేదని, వారి ఐక్యత ప్రభుత్వాల మెడలు వంచుతుందని నిరూపించిన రోజునే మేడేగా జరుపుకుంటున్నాం..1879లో థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుత్‌ను కనుగొన్న తర్వాత ప్రపంచంలో నూతన పోకడలు ఊపందుకున్నాయి. పారిశ్రామికరంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. ఉత్పత్తిరంగానికి సువర్ణ అధ్యాయం మొదలైంది. దీంతో మనుష్యులు యాజమాన్యాలు, కార్మికులుగా రెండు వర్గాలయ్యారు. శ్రామికుల శ్రమ శక్తిని చౌకగా దండుకోవడానికి యాజమాన్యాలు పోటీపడ్డాయి. పిల్లలు , మహిళలు తేడా లేకుండా అనేక గంటలపాటు గనులు, పారిశ్రామికవాడల్లో 16 నుంచి20 గంటలపాటు గొడ్డు చాకిరీ చేయించేవారు. తిరగబడినవారికి కఠిన శిక్షలు విధిస్తూ ప్రభుత్వాలు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుండేది. దీంతో కార్మిక సంక్షేమం కోసం సంఘాలులను ప్రారంభించి, పనిగంటలు తగ్గించాలని, న్యాయమైన వేతనాలు చెల్లించి, ట్రేడ్ యూనియన్లుగా గుర్తించాలని పోరాటాలు చేశారు. దీంతో వారిపై అనేక దాడులు జరిగాయి. అయినా ప్రపంచ కార్మికులంతా ఏకంగా ఉద్యమించడంతో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, అమెరికాలకు అగ్నికీలకాలు చుట్టుకొన్నాయి. దాంతో ప్రభుత్వాలు వెనక్కు తగ్గక తప్పలేదు. ఆవిధంగా కార్మికులు తమ సమస్యలకు పరిష్కారాన్ని సాధించారు. 1890 నుంచి మే1న ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం జరుగుతోంది. దేశీయ, రాష్ట్ర ప్రభుత్వాలు మళ్లీ 18వ శతాబ్ధంనాటి పోకడలకు పెద్దపీటవేస్తున్నాయి. అనేక పోరాటాలు, ఉద్యమాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కార్మికులంతా సంఘటితంగా పోరాడి, తమ హక్కులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, కార్మికుల కడుపుకొడుతున్నాయని ప్రతికార్మికుడూ గుర్తించాలి. అనవసర వ్యయాలను పెంచి అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ జరపడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలకు గట్టి గుణపాఠం చెప్పాలి. కార్మికసంఘాలు విజయకేతనం ఎర్రజెండా ఎగురవేయాలి.

– కామ్రేడ్. లెనిన్‌జయదేవ్

## పర్యాటకులను ఆకర్షించే భవానీ ద్వీపం

**రా.వా.ప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టూరిజం శాఖ కృష్ణానదిపై విహరించే బోట్లపై హోటల్లు ఏర్పాట్లు చేయటానికి పరిశీలిస్తోంది. వాటర్ పౌంటెన్స్, మల్టీమీడియా ప్రదర్శనలు భవానిద్వీపంలో ఏర్పాటు చేసి పర్యాటకులను పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దుబాయిలోని బుర్జ్ ఖలీఫా లాస్‌వేగాస్‌లోని బెల్లాజియం ఫౌంటేట్‌తో దీటుగా 75 మీటర్ల వెడల్పు 25 మీటర్లు ఎత్తులో వాటర్ ఫౌంటెన్ ఏర్పాట్ల ప్రతిపాదనలు అందజేస్తున్నామని పర్యాటక శాఖాధికారులు తెలిపారు. పర్యటకులను ఆకర్షించేందుకు వాటర్ గేమ్స్, తెలియాడే హోటళ్లు, విజయవాడ , విశాఖపట్నం, రాజమండ్రిలో ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. విన్నూత, ఆకర్షిత ప్రదేశాలను అభివృద్ధి చేయుటం ద్వారానే పర్యాటకులను ఆకర్షించగలిగమని ముఖ్యమంత్రి తెలిపారు. 2017 మార్చి వరకు 15.80 లక్షల స్థానిక పర్యాటకులు రాష్ట్రాన్ని సందర్శించారని, 2,730 మంది కారు డ్రైవర్లకు, హోటల్ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వనున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 2020 నాటికి దేశంలోని పర్యాటకరంగాల్లో 12 స్థానంలో ఉంటుందని, 2029 నాటికి ప్రథమ స్థానంలో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# కార్మికులకు రూ.1.16 కోట్ల సాయం : గల్లా



**రా.వా.ప్రతినిధి కోనసీమ-జిఎన్.రావ్ :** అమలాపురం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పరిధిలోని ఉప్పలగుప్తం, అల్లవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాట్రేనికో, ఐ.పోలవరం మండలాల్లో ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణరంగ కార్మిక సంక్షేమ మండలిలో 13775 మంది కార్మికులకు సభ్యత్వ కార్డులు లభించాయని సంక్షేమ మండలి రాష్ట్ర సభ్యుడు గల్లా రాము తెలిపారు. చల్లపల్లిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వడ్రంగి పనివారల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ మండలి సభ్యుల నుండి 577 మంది కార్మికులకు వివిధ పథకాల ద్వారా రూ.1.16 కోట్ల సాయం అందించామన్నారు. అలాగే 340 మంది మహిళా కార్మికులు లబ్ధి పొందాలని తెలిపారు. గత 38 ఏళ్ళు భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్న గల్లా రామును ఈ సందర్భంగా సత్కరించారు. వెలగన గోపన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దొమ్మేటి వెంకటేశ్వరరావు, తిరుమనాథం సింహాద్రి, కాయల రాజు, సుంకర దొరబాబు, దొమ్మేటి హనుమంతరావు, జంగా వీరవెంకట దుర్గాప్రసాద్, త్సవటపల్లి, పి.వెంకటేశ్వరరావు, త్సవటపల్లి సతీష్, చుట్టూరి నాగమల్లేశ్వరరావు, మానేపల్లి రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ పున:నిర్మాణానానికి సమావేశం



**రా.వా.ప్రతినిధి,కోనసీమ -జిఎన్.రావ్ :** భక్తుల ఆధ్యాత్మిక మనోభావాలు దెబ్బతినకుండా ఆగమ వాస్తు శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా, ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమలాపురంలోని శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని పున:నిర్మాణం చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. అమలాపురం వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో హోంమంత్రి భక్తులతో ఆలయ పున:నిర్మాణంపై సమావేశం ఏర్పాటుచేశారు. సుమారు 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన అమలాపురం కళ్యాణ వేంకటేశ్వరుని ఆలయ పున:నిర్మాణానికి భక్తులు విరివిగా విరాళాలు అందజేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ మేరకు సమావేశంలో పాల్గొన్న భక్తులు లక్షకు తక్కువ కాకుండా ప్రతిఒక్కరూ అక్కడికక్కడే సుమారు రూ.40లక్షలు ఆలయ పున:నిర్మాణానికి విరాళాలుగా ప్రకటించారు.

# బాబు సర్కారుకు హైకోర్టు షాక్

- పెనుమాక భూ సేకరణపై స్టే
- కోర్టు బాటలో మిగిలిన గ్రామాల రైతులు



**రా.వా.(ప్రతినిధి,- అమరావతి) :** రాజధాని భూసేకరణకు సంబంధించి ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఈ నెల 11న తాడేపల్లి మండలం పెనుమాక గ్రామ రైతుల భూములను తీసుకొనేందుకు ప్రభుత్వం భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో పెనుమాక రైతులు హైకోర్టును ఆశ్రయించారు. రాజధాని గ్రామాల్లో రైతుల నుంచి ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకొనేందుకు ప్రయత్నిస్తోందని, గతంలోనే తాము భూములు ఇవ్వమంటూ గ్రామ సభల్లో తీర్మానాలు చేశామంటూ రైతులు కోర్టుకు విన్నవించారు. ఇప్పటికే పెనుమాక భూములకు సంబంధించి భూసమీకరణ, జరీబు, మెట్ట భూములు వ్యవహారంపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. భూసమీకరణకు భూములు ఇవ్వమంటూ రైతులు వేసిన కేసులో మూడు వారాల గడువు కావాలంటూ ప్రభుత్వం హైకోర్టులో గడువు కోరింది. అది జరిగిన కొద్దిరోజులకే భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. భూ సేకరణ 2013 చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం నియమాలు పాటించటం లేదంటూ రైతులు కోర్టుకు విన్నవించటంతో హైకోర్టు న్యాయమూర్తి ఎవి. శేషసాయి పెనుమాక భూములు భూసేకరణపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రైతులు తమ భూముల్లో పంటలను సాగుచేసుకోవచ్చని, ప్రభుత్వం,సీఆర్‌డీఏ జోక్యం చేసుకోవచ్చని ఆదేశిస్తూ గ్రామసభల్లో రైతులు చేసిన తీర్మానాలను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు ప్రభుత్వాన్ని కోరింది. ఇదిలా ఉండగా ఇప్పటికి రాజధానిలో మొత్తం 29 గ్రామాల్లో భూ సమీకరణకు భూములివ్వని 24 గ్రామాల్లో 20 గ్రామాలలో మిగిలి ఉన్న భూములు కోసం భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేసింది. మరో నాలుగు గ్రామాలకు నోటిఫికేషన్లు జారి చేసే సమయంలో పెనుమాక రైతులు హైకోర్టును ఆశ్రయించటంతో హైకోర్టు భూ సేకరణపై స్టే విధించింది. ఈ విషయం తెలుసుకున్న మిగిలిన గ్రామాల రైతులంతా హైకోర్టుకు వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నారు.

**పోరాటం ఆగదు**



రాజధాని కోసం పేద రైతుల నుండి ప్రభుత్వం బలవంతంగా భూములు లాక్కోవటంపై తమ పోరాటం ఆగదని, రైతుల కోసం సుప్రీంకోర్టుకు వెళ్ళైనా భూములను కాపాడతామని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి చెప్పారు. పెనుమాక భూములు భూ సేకరణపై హైకోర్టు స్టే ఇవ్వటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మిగిలి గ్రామాల రైతులు కూడా భూ సేకరణపై కోర్టుకు వెళ్లనున్నట్లు చెప్పారు.

**- ఎమ్మెల్యే ఆర్‌కె**

## పత్రికా స్వేచ్ఛలో దిగజారిన భారత్

**న్యూఢిల్లీ:** పత్రికా స్వేచ్ఛ(ఫ్రీడమ్ ఆఫ్ ది ప్రెస్) భారత్‌లో నానాటికి పడిపోతోంది. గతేడాదితో పోలిస్తే దేశంలో పత్రికా స్వేచ్ఛ మూడు ర్యాంకులు దిగజారినట్లు ప్రపంచ మీడియా నిఘా సంస్థ 'రిపోర్టర్స్ సాన్స్ ఫ్రాంటియర్స్ (సరిహద్దులులేని రిపోర్టర్లు) బుధవారం విడుదల చేసిన 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచిక' స్పష్టం చేస్తోంది. ఇందులో భారత్ 136 స్థానంతో పొరుగునున్న పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లకు సమీపానికి చేరుకోవడం విచారకరమని ఫ్రాంటియర్స్ వ్యాఖ్యానించింది. భారత్‌లో పత్రికా స్వేచ్ఛ తగ్గడానికి కారణం హిందూ జాతీయ వాదులు మీడియాను భయపెట్టడం, ప్రధాన మీడియాలో స్వీయ నియంత్రణ పెరగడం, ప్రభుత్వ విమర్శకులను యావజ్జీవ శిక్షార్హమైన దేశద్రోహం కేసుల్లో ఇరికించడం, జర్నలిస్టులపై భౌతిక దాడులు పెరగడమేనని నిఘా సంస్థ పేర్కొంది. ప్రపంచ మీడియా స్వేచ్ఛ ఇండెక్స్‌లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే ఫిన్‌లాండ్ ఈసారి మూడవ ర్యాంకుకు పడిపోవడం, టాప్ ర్యాంక్‌ను నార్వే ఆక్రమించడం ఈసారి విశేషం. అలాగే రెండు స్థానాలు దిగజారి అమెరికా 43స్థానానికి, బ్రిటన్ 40వ స్థానానికి చేరుకున్నాయి. హంగేరీ నాలుగు ర్యాంకులు దిగజారి 71 స్థానానికి, టాంజానియా రెండు ర్యాంకులు దిగజారి 83 స్థానానికి, టర్కీ నాలుగు ర్యాంకులు దిగజారి 155వ స్థానానికి చేరుకోవడాన్ని కూడా నిఘా సంస్థ విమర్శించింది. అమెరికా, బ్రిటన్‌లు రెండేసి స్థానాలు దిగజారడానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారం, మాజీ ప్రధాని కామెరూన్ నిర్వహించిన బ్రెక్సిట్ ఓటింగ్ కారణమయ్యాయని నిఘా సంస్థ పేర్కొంది. 148వ స్థానంలో రష్యా నిలకడగా ఉండగా, ఉత్తర కొరియా ఆఖరిస్థానానికి పడిపోయింది. 2007 నుంచి అది ఆఖరి స్థానంలో రావడం ఇదే మొదటిసారి. మే 3న వచ్చే ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిస్‌లోని 'రిపోర్టర్స్ సాన్స్ ఫ్రాంటియర్స్' ప్రతి ఏటా ఈ ర్యాంకులను విడుదల చేస్తోంది.

## టీటీడీ ఛైర్మన్‌గా రాయపాటి?

- పరిశీలనలో మురళీమోహన్ పేరు
- మే 3 న చంద్రబాబు ప్రకటన?





**రా.వా ప్రతినిధి- అమరావతి :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఛైర్మన్ పదవికి నరసరావుపేట ఎంపీ, సీనియర్ నాయకుడు రాయపాటి సాంబశివరావు పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో కొనసాగుతున్నప్పటి నుంచే ఆయన ఈ పదవి కోసం అనేక ప్రయత్నాలు చేశారు. చివరకు ఢిల్లీ స్థాయిలో కూడా తన పలుకుబడిని ఉపయోగించినప్పటికీ వివిధ కారణాల వల్ల పదవిని చేపట్టలేకపోయారు. రాష్ట్ర విభజనానంతరం చోటు చేసుకున్న పరిణామాలతో ఆయన కాంగ్రెస్‌ను వీడి టీటీడీలో చేరి నరసరావుపేట ఎంపీగా విజయం సాధించారు. ఎంపీ సీటుతో పాటు టీటీడీ ఛైర్మన్ పదవులపై చంద్రబాబు నుంచి గట్టి హామీ వచ్చినందునే రాయపాటి టీటీపీ తీర్థాన్ని స్వీకరించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ విషయమై ఇటీవల రాయపాటి ముఖ్యమంత్రి ఫోన్‌లో సంప్రదించి ఈ సారి తప్పనిసరిగా తనకు కేటాయించాలని అభ్యర్థించడం, చంద్రబాబు సుముఖత వ్యక్తం చేయడం జరిగిపోయిందని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు మే 3 వ తేదీ నుంచి పది రోజులపాటు అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రయాణానికి ముందు లేదంటే పర్యటన ముగించుకు వచ్చిన తర్వాత పాలకమండలిని ప్రకటించే అవకాశాలున్నాయని పేర్కొంటున్నాయి. సినీనటుడు, రాజమండ్రి ఎంపీ, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉండే మాగంటి మురళీమోహన్ కూడా ఛైర్మన్ పదవి రేసులో ఉన్నారని, వీరిద్దరిలోనే ఒకరి పేరును ఖరారు చేస్తారని చెబుతున్నారు.

## ఉ.కొరియా దూకుడు తగ్గించు...

**ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగానికి ఐరాస ఖండన**

**న్యూయార్క్ :** ఉత్తర కొరియా తాజాగా క్షిపణిని ప్రయోగించడాన్ని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీవ్రంగా ఖండించింది. తక్షణమే తీర్మానాలను ఉల్లంఘించే చర్యలు మానుకోవాలని డిమాండు చేసింది.'డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా అత్యంత అస్థిరమైన వ్యవహారాన్ని,రెచ్చగొట్టే వైఖరితో పాటు దూకుడును తగ్గించుకోవాల్లి'అని ఐరాస భద్రతా మండలి ఒక ప్రకటనలో పేర్కొంది.బాలిస్టిక్ మిస్సైల్స్ ప్రయోగాలతో అంతర్జాతీయ బాధ్యతలను ఉల్లంఘించొద్దని సూచించింది.కొరియా ద్వీపకల్పనంలో ఆందోళనల పరిస్థితులను అదుపుచేసేందుకు కృషిచేయడమే కీలకంగా పేర్కొంది. డీన్యూక్లియ రైజేషన్‌కు కట్టుబడి ఉండాలనిపేర్కొంది. ఉత్తరకొరియా ఈ మధ్యకాలంలో వరుస క్షిపణుల ప్రయోగాలతో దూకుడు పెంచింది. ఇటీవల మరొక క్షిపణిని పరీక్షించింది. అయితే అది విఫలమైందని దక్షిణ కొరియా, అమెరికా అధికారులు వెల్లడించారు. కొరియాలో ఉమ్మడి సైనిక విన్యాసాలతో రెచ్చగొడుతున్న అమెరికా వైఖరే ప్రస్తుతం కొరియాలో ఉన్న ఆందోళనకర పరిస్థితులకు కారణంగా ఐరాస ప్రకటన పేర్కొంది.అమెరికా- దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై భద్రతా మండలి చర్చలను ఇప్పటికే పలుమార్లు సూచించినట్టు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియాలు ప్రస్తుతానికి'మ్యాక్ థండర్ ' అనే కోడ్‌పేరుతో వార్షిక, ద్వైపాక్షిక శిక్షణ విన్యాసాలు నిర్వహిస్తున్నాయి.

## హిందువుకు అంత్యక్రియలు నిర్వహించిన ముస్లింలు



**కోల్‌కత :** క్యాన్సర్ వ్యాధితో ప్రాణాలు కోల్పోయిన.. ఓ హిందువు కుటుంబానికి తోడుగా నిలిచి మానవత్వం చాటారు ముస్లిం సోదరులు. పశ్చిమబెంగాల్ మాల్దా జిల్లాలోని ఓ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల బిశ్వజిత్ రజక్ ఏప్రిల్ 26న క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు. కొడుకు బిశ్వజిత్ అంత్యక్రియలు చేసేందుకు తల్లిదండ్రులకు స్తోమత లేకపోవడంతో, ఇంటి ముందు శవంతో ఏడుస్తూనే ఉన్నారు రజక్ తల్లిదండ్రులు. ఆ గ్రామంలో ఉన్న ముస్లిం పెద్దలు రజక్ అంత్యక్రియలు చేసేందుకు ముందుకు వచ్చారు. హిందువుల సాంప్రదాయం ప్రకారం.. ఆ ఊర్లోని ముస్లిం సోదరులే శవాన్ని భుజాల మీద 3 కిలోమీటర్ల మేర మోసుకెళ్లి బిశ్వజిత్ అంత్యక్రియలు నిర్వహించారు. ఆ తర్వాత నదిలో మునిగి స్నానమాచరించారు. మతాలు వేరైనా.. మనుషులు ఒక్కటే అని నిరూపించారు అక్కడి ముస్లిం సోదరులు.

## స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

**మరాఠి నటుడు అనస్‌పూరే డిమాండు**

**థానే :** వ్యవసాయ రంగానికి సంబంధించిన ఎంఎస్ స్వామినాథన్ కమిటీ నివేదికను 'పూర్తిగా' అమలు చేయాలని ప్రముఖ మరాఠి నటుడు మకరానంద్ అనస్‌పూరే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అప్పుడే రైతుల జీవితాల్లో సానుకూల మార్పు వస్తుందని అన్నారు. అనస్‌పూరే ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, రైతులు మనుగడ సాగించాలంటే వారు ఇప్పుడు ఎంత పెట్టుబడి పెడుతున్నారో అంతకన్నా ఎక్కువగ తిరిగి పొందాలి. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల్లో ఈ సూచనలు ఉన్నాయి. ఈ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఇంకేమాత్రం ఆలశ్యం లేకుండా మొత్తంగా అమలు చేయాలని డిమాండు చేశారు. మే 1వ తేదీ నుంచి ఇక్కడ వారం రోజులు నిర్వహించనున్న 'ధాన్య మహోత్సవ్' వివరాలను వెల్లడించేందుకు ఆయన విలేకరులు సమావేశం నిర్వహించారు.

## అమెరికా యాప్స్ మాత్రం వాడాలా : సునీల్ మిట్టల్

**న్యూఢిల్లీ :** విదేశీయులు తమ దేశంలోకి రాకుండా నియంత్రించేందుకు వీసా నిబంధనలను కఠినతరం చేసిన అమెరికా ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు భారతీ ఎయిర్ టెల్ ఛైర్మన్ సునీల్ మిట్టల్. అమెరికా తీసుకున్న నిర్ణయం భారత్ ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. అమెరికా వ్యాపార సంస్థలకు భారత్‌లో కార్యాలయాలు ఉన్నాయని ఆ విషయం అమెరికా గుర్తుంచుకుంటే బాగుంటుందన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, గూగుల్ లాంటి సంస్థలకు భారత్ గుడ్ బై చెబితే పరిస్థితి ఎలాగుంటుందో ఊహించుకోవాలని ఆయన హెచ్చరించారు. భారత్‌లో సొంతంగా రూపొందించిన సోషల్ మీడియా యాప్స్ ఉన్నాయని అలాంటప్పుడు అమెరికాలో రూపొందించిన ఫేస్‌బుక్, వాట్సాప్, గూగుల్ యాప్స్‌ను భారత్ ఎందుకు ఉపయోగించాలని మిట్టల్ ప్రశ్నించారు. అమెరికా కంపెనీలు భారత్‌లోకి ప్రవేశించి చాలా లాభాలు ఆర్జిస్తున్నాయని మరి అలాంటప్పుడు అమెరికాలో భారతీయుల ఎంట్రీపై ఆంక్షలు సబబు కాదని అభిప్రాయపడ్డారు.భారత్‌లో ఫేస్‌బుక్‌కు 20 కోట్ల మంది యూజర్లు, వాట్సాప్‌కు 15 కోట్ల మంది,గూగుల్‌కు 10 కోట్ల మంది యూజర్లు ఉన్నారని సునీల్ మిట్టల్ గుర్తు చేశారు.

# కేశినేని మరో విజయమాల్యా

ఉద్యోగుల జీతాలకు ఎగనామం పెట్టడంలో విజయవాడ ఎంపీ కేశినేనినాని విజయమాల్యాను గుర్తు తెస్తున్నారు. కేశినేని ట్రావెల్స్ ఉద్యోగులకు ఏడాది కాలంగా బకాయి ఉంది. ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో జరిగిన గొడవల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు క్షమాపణ చెప్పించినందుకు నిరసనగా తన ట్రాన్స్‌పోర్టును రద్దు చేసి, కార్గో వ్యాపారం చేపడతానని చెప్పడం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ట్రావెల్స్‌ను రద్దు చేసి జీతాలు చెల్లించకపోవడం దారుణమంటూ బాధితులు రోడ్కెక్కారు. డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర సిబ్బంది మొత్తం కలసి 500 మంది తమ కుటుంబాలు పస్తులుంటున్నాయని, జీతాలు అడిగితే కేశినేని దురుసుగా సమాధానం ఇస్తున్నారని, తమకు తక్షణసాయం అందించాలని రాష్ట్ర కార్మిక శాఖకు వినతి పత్రం సమర్పించారు.

బ్యాంకులకు 9 వేల కోట్ల రూపాయలను ఎగవేసి లండన్ పారిపోయిన విజయ మాల్యా కూడా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌లో పనిచేసిన మాజీ ఉద్యోగులతో పాటు ఇప్పటికీ కంపెనీ పే రోల్స్‌లో ఉన్న ఉద్యోగులు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. దాదాపు మూడువేల మంది ఉద్యోగులకు వేతన బకాయి, గ్రాట్యుటీల కింద దాదాపు 300 కోట్ల రూపాయలను విజయమాల్యా చెల్లించాల్సి ఉంది. బ్యాంకుల వద్ద మరిన్ని రుణాలు తీసుకొని జీతాల బకాయిలు చెల్లించడంతో పాటు కింగ్‌ఫిషర్ ఎయిర్ లైన్స్‌ను పునరుద్ధరిస్తానని మాల్యా చాలాకాలం పాటు ఉద్యోగులకు మాయమాటలు



చెప్పారు. చివరకు ఒక్క రూపాయ కూడా ఇవ్వకుండానే లండన్ చెక్కేశారు. 2012, సెప్టెంబర్ 30వ తేదీన కింగ్‌ఫిషర్ విమాన సర్వీసులు నిలిపోయాయి. ఏది ఏమైనా ప్రభుత్వాలు స్పందించుకుంటే కార్మికులు రోడ్డున పడతారనిటానికి విజయమాల్యా,కేశినేని నానిలను చూస్తే తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## వోల్వో బస్సు దగ్ధం.. మరో బస్సులో మంటలు

**హైదరాబాద్/ విశాఖపట్నం:** ఒకేరోజు కొన్ని గంటల తేడాతో రెండు ప్రైవేట్ బస్సుల్లో మంటలు చెలరేగాయి. ఓ బస్సు పూర్తిగా దగ్ధం కాగా, మరో బస్సులో మంటలను అదుపు చేశారు. ఈ రెండు ఘటనల్లో ప్రయాణకులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల ప్రకారం విశాఖపట్నం జిల్లా కశింకోట మండలం పరవాడపాలెం వద్ద శనివారం వేకువజామున కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు దగ్ధమైంది. హైదరాబాద్ నుంచి అనకాపల్లికి పెళ్లి బృందంతో వెళుతున్న ఈ బస్సులో పొగలు వచ్చాయి. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణిస్తున్నారు. బస్సు నుంచి పొగలు వస్తున్నాయని పక్కనే కారులో వెళ్తున్నవారు చెప్పడంతో డ్రైవర్ బస్సును ఆపాడు. భయాందోళనకు గురైన ప్రయాణికులు వెంటనే దిగిపోయారు. వెనువెంటనే బస్సు చాలావరకు దగ్ధమైంది. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. పెళ్ళి బృందాన్ని మరో బస్సులో తరలించారు

# సైన్సే మన భవిష్యత్తు




యూనివర్సిటీ అంటే తెలియని రోజుల్లో విశ్వమానవాళికి విద్యాగంధాలు పంచిన భారతదేశం ప్రస్తుతం పుక్కింటి పురాణాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తోంది.

## వేలాదిగా పాల్గొన్న శాస్త్రవేత్తలు, పరిశోధక విద్యార్థులు







**న్యూయార్క్ :** న్యూమర్క్ చికాగో నగర వీధులు జనసందోహంతో కిక్కిరిశాయి. ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'మార్చ్ ఫర్ సైన్స్' ర్యాలీలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. సైన్స్‌పై అవగాహనను పెంచడంతో పాటు ప్రతిపాదిత ఫెడరల్ బడ్జెట్‌లో కోతలపై రాజీవద్దంటూ నినాదాలు చేశారు. శాస్త్రవేత్తలు, విద్యార్థులు , పరిశోధకులు, న్యాయవాదులు పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ధరిత్రి దినోత్సవం నాడే సైన్స్ కోసం మార్చ్ జరగడం వారికి కలిసివచ్చినట్లయింది. రెండు సందర్భాలకు సంబంధించి నినాదాలతో ప్రదర్శనకారులు ముందుకు సాగారు. సుమారు 30 వేల మంది మార్చ్‌లో పాల్గొనగా మధ్యాహ్నానికి ట్రంప్ ఇంటర్నేషనల్ హోటల్ వద్ద డజన్ల కొద్ది బ్లాకులు నిండిపోయాయి. 'సైన్స్‌ని సెన్సార్ చేయరాదు', రైజ్ బిఫోర్ ది వాటర్ డూ', డైనోసార్లు వాతావరణ మార్పును నమ్మలేదు', 'వాస్తవాలపై యుద్ధాలొద్దు', 'తిరస్కరణ ఓ విధానం కాదు', 'మేం సంస్కరణ కర్తలం కూడా'... వంటి నినాదాలు న్యూయార్క్‌లో వీధుల్లో మార్మోగిపోయాయి. మ్యాన్‌హాటన్‌లో 'సైన్స్ కారణంగా అమెరికా ఖ్యాతి పొందినదంటూ' ప్రదర్శనకారులు నినదించారు. మార్చ్ కోసం 1.6 మైళ్ల మేర రహదారిని మూసి వేశారు. ఒక్క చికాగోలోనే పది వేలమంది ర్యాలీలో పాల్గొనట్లు తెలుస్తోంది. 'ప్లానెట్ బీ లేదు', 'వాతావరణ మార్పు వాస్తవమే', 'సైన్స్... సైలెన్స్ కాదు', 'మాకు సైన్స్ అంటే ఇష్టం', 'సైన్సే .. మన భవిష్యత్తు ', 'రీసెర్చికి నిధులివ్వండి', 'మన వద్ద ఉన్నది భూగ్రహం ఒక్కటే' అన్న ప్లకార్డులను ప్రదర్శించారు. 'ఫండ్ సైన్స్, ఫండ్ మై ఫ్యూచర్' అన్న ప్లకార్డును ప్రదర్శించిన ఐదేళ్ల బాలుడు అందరి మన్ననలు పొందాడు. యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధనకారులు ల్యాబ్ కోటులు, ఫార్ములాలు రాసిన ఉన్న చొక్కాలను ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు.

### ఆస్ట్రేలియాలో శాస్త్రీయ పరిశోధనకు మద్దతుగా ర్యాలీ

**సిడ్నీ :** ఆస్ట్రేలియా, సిడ్నీల్లో శాస్త్రీయ పరిశోధనకు మద్దతు తెలుపుతూ వేలాదిమంది ప్రజలు ర్యాలీ చేపట్టారు. రాజకీయనాయకులు తమ విధివిధానాల నుంచి సైన్సు రీసెర్చ్‌ను తొలగిస్తారని ఆవేదన చెందుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలంతా నిరసన ర్యాలీలు జరిపారు. తెల్లటి ల్యాబ్ కోట్లు వేసుకున్న విద్యార్థులు 'సైన్సు' లేకుంటే అంతా కల్పితాలే' అని నినాదాలు రాశారు. "మేం మేథావులను కోరుకుంటున్నామని తిరస్కారులను కాదని" వారు నినాదాలు చేశారు. సాక్ష్యాధారాలు ఉన్న సైన్సును కావాలన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ ఆస్ట్రేలియాలో మూడు రోజుల పర్యటన సంధ్బంగా డొనాల్డ్ ట్రంప్ సైన్సు రీసెర్చ్‌కి భారీ కోత విధించనున్నారని తెలపడంతో ఈ ర్యాలీ జరిపారు. రాజకీయాలు బారిన పడి సైన్స్ పరిశోధనలు కోతకు గరవుతాయనే భయం ప్రపంచాన్ని కుదిపేస్తోంది.

### పరిశోధనకు ప్రాధాన్యత నివ్వండి : భారత రాష్ట్రపతి

ఈ ఏడాది నుంచి భారత్ పరిశోధనా సీట్లను గణనీయంగా తగ్గించింది,దాంతోపాటు నిధులను కూడా నిలుపు చేసింద. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ ఇదే పద్ధతి కొనసాగుతోంది. దీనికి నిరసనగా అన్నిదేశాల రీసెర్చ్ విద్యార్థులంతా ఆందోళనా ఉద్యమాలు చేపట్టవలసిన అగత్యం ఉంది. మిగతా దేశాల్లో కేవలం ప్రభుత్వం నిధులను తగ్గించినందునే ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. అయితే మనదేశంలో కులం, మతం, ప్రాంతం ,రాజకీయాలు కలసి దేశాన్ని సైన్సు వైపు కాకుండా పుక్కింటి పురాణాలవైపు నడిపిస్తున్నాయి. దీన్ని ఎదుర్కోవాలంటే సైన్సుకు పట్టంకట్టాల్సిందే.. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ పరిశోధన, నూతన ఆవిష్కరణలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , అలా జరిగిననాడే విద్యావ్యవస్థ విప్లవాత్మకంగా ముందంజ వేయగలుగుతుందని, తద్వారా దేశాభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన తెలిపారు. శాస్త్ర పరిశోధకులకు పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ఆర్థిక సహాయం, సహకారాలు అందించాలని కోరారు. విశ్వవిద్యాలయాలను ఆధునిక దేవాలయాలుగా అభివృద్ధి చేయాలని పిలుపు నిచ్చారు. 1956లో అప్పటి ప్రధాని జవహర్ నెహ్రూ యూజీసీని ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి విద్యావ్యవస్థలో నూతన శకం ఆరంభమైందన్నారు. 1500-1600 ఏళ్లుగా అంతర్జాతీయస్థాయిలో ఉన్నత విద్యారంగంలో ముందున్న భారత దేశం ప్రస్తుతం శాస్త్రీయ అవగాహన లేమితో కొట్టుమిట్టాడుతోంది.

**- ఖాన్**

# ప్రజలే లోకువ...



గూడుకోసం, గుడ్డకోసం, తిండి కోసం పోరాటం చేయాల్సిందే.. ప్రజలను బిడ్డల్లా చూసుకోవాల్సిన ప్రభుత్వాలు వారిని పీల్చి పిప్పుచేస్తున్నాయి. గాలి, నీరు, నేలా నేతల దాహానికి బలయిపోతున్నాయి. భూగోళం సమస్తం కాలుష్యాన్ని చేయడంతో వారంతా ఆరితేరిపోయారు. గుక్కెడు మంచినీళ్ల దొరక్క ఈ ఎండాకాలం ప్రజలు సుదూర తీరాలకు తరలి వెళ్లిపోతున్నారు. పంటలు లేక, పశు వులకు మేతలేక సన్న చిన్నకారు రైతులు కూలికోసం రాష్ట్రాలుదాటుతున్నా పట్టించుకున్న నాథుడే లేరు. ఇలాంటి సమయంలో ఏదో ఒక సినిమా చూసి కాసేపు బాధలు మర్చిపోదామనుకుంటే అక్కడ కూడా దోపిడీయే..

ఎంత పెద్ద హీరో అయితే అంత ఎక్కువ ధరలు ...ప్రతి ఒక్కరూ ప్రజల్ని హింసపెట్టేవారే... సినిమాలో హీరోలే గాని, నిజజీవితానికి వస్తే మాత్రం విలన్లే.. నిజజీవితంలో హీరోలు ఉండటంలేదని ఒక్కరూ ఒక్క పంచి పనిచేసి సమాజానికి ఉపయోగ పడటంలేదన్న ఆలోచనలో ప్రజలు రెండున్నర గంటలు సినిమాలోనైనా తమ అభిమాన హీరో చాలా మంచి పనులు చేస్తున్నాడని సంతోషిస్తూ అభిమానులుగా మారిపోతే ఈ ..వీక్‌నెస్‌ను క్యాష్ చేసుకుంటానికి హీరోలు, దర్శకులు రెడీ... రూ. 50 టికెట్‌ను వేల కు వేలు పెట్టికొనాల్సి వస్తోంది. మంచి సినిమాలను ఆదరించడం కరెక్టే కావచ్చు. అయితే అభిమానులూ అప్రమత్తంగా ఉండండి... ఈ కరువుకాలంలో మీ వీక్‌నెస్‌తో బడా నిర్మాతలు బొక్కసం నింపుకోవడానికి మీ జేబులను కత్తిరించే అవకాశం ఇవ్వకండి... కష్టకాలంలో మిమ్మల్ని ఎవరూ ఆదుకోరని గుర్తించండి..

**- హిడింబి**



Md.Sanauvlla
Cell : 8885385351
MASTAN
Medical & Fancy Store
# 16-13, Mastan,Saheb Complex,
New Sanathnagar,Kanuru,VIJAYAWADA -7.

భూత వైద్యంచేయబడును

ఇళ్ళకు అష్టబంధన, అష్టదిగ్బంధన చేయబడును
అన్ని దోషములకు శాంతి చేసి ఎలాంటి గ్రహాలకైన
శక్తివంతమైన తావిత్తులు ఇవ్వబడును.
అరబ్బిక్ నజర్ బంద్ తావిత్తులు ఇవ్వబడును.
అడ్రస్ : పఠాన్ హుస్సేన్ ఖాన్ (ఆమిలే కామిల్)
రాయపూడి (పోస్ట్), తుళ్ళూరు (మండలం), గుంటూరు (జిల్లా)
ఫోన్ నెం. 93473 75766

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం:9440662699
Email : Info@rajadhanivartalu.com

సమ్మర్ కోచింగ్
రాజధాని వార్తలు
రాయపూడి, పరిసర ప్రాంతగ్రామస్తులకు శుభవార్త
10వ, తరగతి ఆపై చదివిన విద్యార్థులకు
అతి తక్కువ ఖర్చుతో MS office, DTP ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.
వివరాల కోసం
94406 62699


Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18